THE ANDHRA PATRIKA, MADRAS.



ఆరవ ముద్రణము
వెల రు. 4-0-0
పోస్టేజి రు. 0-9-0
ఆంధ్ర గ్రంథమాల,
మద్రాసు 1.

20.3.51

ఆంధ్రపత్రిక

300268

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO.

ఆంధ్రపత్రిక
శ్రీ ఖరనామ సంవత్సర
పంచాంగం
శ్రీ పిఠాపురి కృష్ణమూర్తిశాస్త్రి సిద్ధాంతిగారిచేరువుర్చింపబడిన ఈ సంవత్సరం పంచాంగంలో చాంద్రమాన, దృక్సిద్ధాంతాలనుసరించి గుర్తింపబడిన రెండువదతుల తిథి, నక్షత్రాదులు వేర్వేరుగాదుపబడినవి.
* కొత్త పంచాంగాలు సిద్ధముగానున్నవి.
100 పుటలు ప్రతి 1-కి 0-4-0. 100-కి 16-0-0. 1000-కి [illegible]
రైలువెచ్చలు ప్రత్యేకం. 1000 కాపీలు ఒకేచోట కొనువారి విధ[illegible]
మనవారమున ముద్రింపబడును వివరములకు వ్రాయుం[illegible]
మేనేజరు - ఆంధ్రపత్రిక, మద్రాసు 1.

Regd. No. M. 1118 సంపుటం 37. సంచిక నెం. 339 వికృతి సం॥ ఫాల్గున శు॥ ద్వాదశి మంగళవారం 20—3—1951 విడిపత్రిక వెల 1 అణా.

హౌరా నాగపూర్ రైలుదారిలో ప్యాసింజరుబండికి ప్రమాదం

ఇరాన్‌లో మాదిరిగా ఇరాక్‌లో కూడా నూనెపరిశ్రమ జాతీయంచేసే సమస్య

పార్లమెంటులో ఇస్తిక్‌లాల్‌పార్టీ నాయకుని ప్రశ్నలు

బాగ్దాద్, మార్చి 18: ఇరాక్ పార్లమెంటు సభ్యుడు, ఇరాక్ ఇస్తిక్‌లాల్ పార్టీ నాయకుడు అయిన సిద్దిక్ మంషల్ ఇరాక్ నూనె పరిశ్రమను జాతీయం లో ప్రధాన మంత్రిని రెండు ప్రశ్నలు వేశారు. వాటిలో మొదటిది:- "పర్షియా ప్రభుత్వం ధైర్యంగా తీసుకున్న చర్య దృష్ట్యా ఇరాక్‌లోని నూనె పరిశ్రమను జాతీయం చేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదా?"

రెండవ ప్రశ్న:-"ఇరాక్‌లో సౌకర్యాలు అనుభవిస్తున్న నూనె సంస్థలు ఇరాక్ ప్రజలను దోచుకోనకుండా చేయడానికి ఏమైనా నూర్గాలున్నవని ప్రధాన మంత్రి తెలుస్తున్నారా?"

పార్లమెంటు సమావేశాలలో ప్రధానమంత్రి నూరీ ఎస్. సయ్యీద్ పైరెండు ప్రశ్నలకు సమాధానాలు చెబుతారని తెలుస్తున్నది.

ఈలోగా కిర్కుక్‌లోని నూనె గనులలో నూనె ఉత్పత్తి దాదాపు రెండింతలు అయినట్లు వార్తలు వచ్చినవి. 1949 లో [illegible],71,000 టన్నులనూనె ఉత్పత్తి అయినది. 1950 లో 60,58,000 టన్నులవరకు పెరిగింది.

ఇరాక్ ప్రధానమంత్రి త్వరలో లండన్ వెళ్ళనున్నారని అధికారిత్వ తెలుస్తున్నట్లు "అల్ అఖ్బార్" "అల్ వాకదట్" పత్రికలు ప్రకటించినవి.

ఇరాక్‌లో సౌకర్యాలు అనుభవిస్తున్న సంస్థ ఇరాక్ పెట్రోలియమ్ కంపెనీ. ఈ సంస్థలో బ్రిటిషు, డచ్చి, అమెరికన్, ఫ్రెంచి సంస్థలకు, బాస్రా పెట్రోలియమ్ సంస్థకు సమానమైన వాటాలు ఉన్నవి.

మొత్తం 32 నేల చతురపు మైళ్ళ వైశాల్యం కలిగిన ప్రాంతంలో ఈ నూనె గనులు ఉన్నవి. 75 సంవత్సరాలవరకు యథేచ్ఛగా నూనె ఉత్పత్తి చేసుకొనడానికి ఆ సంస్థకు అధికారమిస్తూ 1931 మార్చిలో ఇరాక్ ప్రభుత్వం ఒడంబడిక జరుపుకున్నది.

భారతసంస్కృతీ పరిషత్తు ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 16: భారతీయ సంస్కృతిలోని వివిధాంశాలను మేళవించి సర్వాంగీణంగా అభివృద్ధి చెయ్యడానికి "భారతీయ సంస్కృతిసంఘము" అనే పేరుతో దేశచరిత్రలో ప్రథమ పర్యాయంగా ఒక పరిషత్తు ఈవేళ నెలకొల్పబడింది. నాలుగు రోజులుగా ఢిల్లీలో సమావేశం అవుతున్న అఖిలభారత సాంస్కృతిక మహాసభచేసిన సంప్రతింపులయొక్క ఫలమే ఈ పరిషత్తు.

ఈ పరిషత్తుకు ఢిల్లీలో కార్యాలయం ఏర్పాటుచేయబడుతుంది. ఇది నిర్వర్తించవలసిన ముఖ్య విధుల్లో కొన్ని: ప్రతి ప్రాంతీయభాషలోని వుత్తమ రచనలను ఏరి వాటిని యితరదేశ భాషల్లోకి విదేశ భాషల్లోకి అనువదించి ప్రాచుర్యం కలిగించటం; సాంస్కృతిక సభలను సమావేశాలను ఏర్పాటు చేస్తూండడం.

పరిషత్తు 18 మంది సభ్యులతోకూడిన కార్యవర్గంద్వారా తన కార్యకలాపాలు సాగిస్తుంది; ఈ కార్యవర్గానికి కె. ఎమ్. మున్షీగారు అధ్యక్షులు; శంకర్‌రావ్ దేవ్‌గారు, ఏ. ఎమ్. సత్యనారాయణ్ గారు కార్యదర్శులు.

పట్టాలు తప్పి పడినందున ఫైర్మన్ దుర్మరణం

డ్రైవరుకు, మరిద్దరికితీవ్రగాయాలు; కలకత్తాకు 95 మైళ్లలో సంఘటన

కలకత్తా, మార్చి 19: నిన్న సాయంకాలం 6-50 గంటలకు హౌరా-నాగపూరుదారిలో (బి. యన్. ఆర్.) కలకత్తాకు 95 మైళ్ల దూరానఉన్న జాక్‌గ్రామ్‌వద్ద ఖరగ్పూర్-గిడ్నీ లోకల్ పాసెంజరు రైలు పట్టాలుతప్పి పడిపోయింది. ఫైర్మన్ చనిపోయాడు. ఇంజను డ్రైవరుకూ, అతని సహాదరులు మరి యిద్దరికి బలమైన గాయాలు తగిలాయి. ప్రయాణికులలో ఎనిమిదిమంది గాయపడ్డారు. గాయపడిన వారి నందరినీ జర్‌గ్రామ్ ఆస్పత్రికి చేర్చారు.

కలకత్తా రైల్వేల జనరల్ మేనేజరూ, మరికొందరు ఉన్నతోద్యోగులూ తక్షణం, ప్రమాదం జరిగిన స్థలానికి పయనమైనట్లెళ్ళారు.

ఈ దారిలో వెళ్ళవలసిన రైళ్ళను వేరు దార్లగుండా పంపుతున్నారు.

ప్రమాద వార్త అందిన తక్షణమే ఖరగ్పూరునుంచి ఒక అంబులెన్సు, స్పెషల్ రైలూ, ఒక రిలీఫ్ రైలూ ప్రమాద స్థలానికి పంపబడ్డాయి.

ఈ ప్రమాదం మూలాన ఆ దారిలోని రైళ్ల రాకపోకలన్నీ ఆలస్యమై పోతున్నాయి.

గోపాలన్ కేసు తీర్పు

—2 వ పేజీలో

పర్షియాలో చలామణి నుండి రెండురకాల పెద్దనోట్ల ఉపసంహరణ

ఆర్థికదుస్థితి నివారణకు పార్లమెంటు నిర్ణయం

టెహరాన్, మార్చి 18: పర్షియాలో చలామణిలోఉన్న 100 రియల్సు, 500 రియల్సు కరెన్సీ నోట్లను మూడు మాసాలలో ఉపసంహరించి, వాటికిమారుగా చిన్న నోట్లు విడుదల చేయడానికి పర్షియా ప్రతినిధుల సభ నేటి రాత్రి పర్షియా జాతీయ బ్యాంకుకు అధికారం ఇచ్చింది.

పర్షియాలో ఆర్థిక పరిస్థితి అత్యంత క్లిష్టంగా తయారయినది. ప్రభుత్వశాఖలు ప్రభుత్వోద్యోగులకు వేతనాలు ఈయలేని దుస్థితిలో వున్నవి.

ఎక్కువ కరెన్సీ నోట్లను చలామణిలో ఉంచడానికి ప్రభుత్వానికి అధికారం యిచ్చే బిల్లును పార్లమెంటు ఆమోదించని కారణం చేతనే ఈ పరిస్థితి నెలకొన్నది. ఈ సందర్భంలో హత్య చేయబడిన ప్రధాన మంత్రి జనరల్ రాజ్మారా ప్రవేశపెట్టిన బిల్లును పార్లమెంటు నేటి రాత్రి తిరస్కరించింది.

మరొక వంక, కొత్త మంత్రి వర్గం నిలదొక్కుకోడానికి హుస్సేన్ అలాఖాన్ చేసిన ప్రయత్నాలన్నీ భగ్నమైనవి.

పర్షియాలోని నూనె పరిశ్రమను జాతీయం చేయడానికి ప్రతినిధుల సభ తీసుకున్న నిర్ణయాన్ని మరి 24 గంటలలో సెనేట్ ఆమోదించవలసి వుంటుందని తెలుస్తున్నది.

చలామణిలో ఉన్న పెద్ద నోట్లలో చాలా భాగం జాతీయబ్యాంకుకు తిరిగి చేరక పోవచ్చునని, తత్ఫలితంగా అవి చెల్లవనీ, అది ప్రభుత్వ ఖజానాకు లాభకరంగా పరిణమిస్తుందనీ ప్రతినిధుల సభ విశ్వసిస్తున్నది.

సైన్యోద్యోగులకు, పోలీసులకు కూడా ఈనెల వేతనాలు ఇంకా ఇవ్వలేదని ప్రతినిధులు చెబుతున్నారు.

ప్రస్తుత పరిస్థితిని చక్కదిద్దడానికి ఎక్కువ కరెన్సీనోట్లు చలామణిలో ఉంచడం ఒక్కటేమార్గం. ఈ సందర్భంలో పార్లమెంటులో ప్రతిపాదించబడిన బిల్లుపై నేటిరాత్రి చర్చలు జరిగినవి. అనంతరం ఈ విషయాన్ని పరిశీలించి, పార్లమెంటుకు నివేదించడానికిగాను 12 మంది సభ్యులతో ఒక సంఘాన్ని నియమించడమైనది.

ఈలోగా నూనె పరిశ్రమ జాతీయం చేసే తీర్మానంపై సెనేట్‌కు సమర్పించవలసిన నివేదిక తయారుచేసే నిమిత్తం పార్లమెంటు నియమించిన రెండు ప్రత్యేక సంఘాలు సమాలోచనలు జరుపుతున్నవి.

ఇండో చైనావరకు కమ్యూనిస్టు చైనా రైల్వే

—(o)—

సరిహద్దుకు 80 మైళ్ల దూరానికి చేరిక

హాంకాంగ్, మార్చి 18: చైనీస్ అధికారులు తమ ప్రధాన రైల్వేను ఇండో-చైనీస్ సరిహద్దుకు 80 మైళ్లలోపు దూరమునకు తీసికొనివచ్చిరని నవచైనా వార్తాసంఘము నేడు ప్రకటించినది. క్వాంగ్సీ రాష్ట్రములో లైపిన్‌నుండి రాష్ట్ర రాజధానియగు నానింగ్‌కు రెలుమార్గము పూర్తి యైనదని, ఈ రైలు మార్గమును నానింగ్‌నుండి ఇండో చైనీస్ సరిహద్దువద్దకు విస్తరించుచున్నారని హాంకాంగ్‌లో తెలిసినది.

పశ్చిమ జర్మనీ ఆక్రమణ విముక్తి సమస్య

త్రైరాజ్య పరిశీలన సంఘ సమాలోచనలు

రోమ్, మార్చి 18. పశ్చిమ జర్మనీని ఆక్రమణదారుల ఆధీనమునుండి విముక్తి గావించుటకు రాబోవు వారం రోజులు ప్రారంభం కానున్నది. ప. జర్మనీ ఆక్రమణ శాసనమును సవరించిన 15 రోజులకే ఈ చర్చలు ప్రారంభ మగుచున్నవి. లండన్ త్రైరాజ్య పరిశీలనవర్గ ప్రతినిధులు సోమ, మంగళ వారములలో మిత్రమండలి హైకమిషనరు వారిని కలిసికొని ప్రారంభ సంభాషణలు జరిపెదరు. ప. జర్మనీలో మిత్రమండలివారి రక్షణ సేవలను తొలగించకుండా ఆక్రమణ శాసనం స్థానే ప. జర్మనీ ప్రభుత్వముతో ఒడంబడికలు చేసికొను విషయమై వారు చర్చలు జరిపెదరు. జర్మన్ - మిత్రమండలి సంబంధములను సాధ్యమైనంతవరకు కంట్రాక్టులపై ఆధారపడి యుండునట్లు చేయువిషయమై సంభాషణలు జరుగవచ్చునని బ్రిటిష్ ప్రకటన తెలుపు చున్నది. ఇంకా చాలా మాసములు చర్చలు జరిగినగాని ప. జర్మనీ నూతన శాసనము కార్యరూపము దాల్చదని అధికారులు తలచుచున్నారు.

'సాగర్ మహాత్తా'

ఖట్మాండు, మార్చి 19: ఎవరెస్టు పర్వతానికి పూర్వం ఉండే 'సాగర్ మహాత్తా' అనే పేరునే తిరిగి పెట్టాలనే ఆందోళన నేపాల్‌లో ప్రారంభమైనది. కైలాసపర్వత శిఖరానికి నేపాల్‌వాసులు, టిబెటనులు పూర్వం పెట్టినపేరు 'సాగర్ మహాత్తా'.

హైదరాబాద్ మద్రాస్ సరిహద్దుజిల్లాల్లో కమ్యూనిస్టుల దురంతాల పరిశీలన

విజయవాడ, మార్చి 18: మద్రాసు హైదరాబాదు సరిహద్దు జిల్లాల తాలూకా పోలీసు ఉన్నతోద్యోగుల సభ ఒకటి ఇవాళ ఇక్కడ జరిగింది.

మద్రాసు హైదరాబాదు సరిహద్దుకు అవతలా ఇవతలకూడా కమ్యూనిస్టు కల్లోలాలను అణచడానికై ఇటీవల కొన్ని మాసాలుగా అవలంబిస్తూవచ్చిన ప్రత్యేక చర్యలద్వారా సాధించగలిగిన ఫలితాలను గురించి సభవారు సాకల్యంగా సమాలోచనలు జరిపారు. ఈ సభకు నల్గొండ వరంగల్లుజిల్లాల స్పెషల్ కమిషనర్ కెప్టన్ యస్. నంజప్ప, హైదరాబాదు తూర్పు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ అయిన ఖోశే, ఆంధ్రదేశంలో కమ్యూనిస్టు కల్లోలాల నణచడానికై ప్రత్యేకంగా నియమితుడైన ఎ. కె. కె. నంబియార్, కృష్ణా జిల్లా పోలీసు సూపరింటెండెంటు సి. జె. పింటో ప్రభృతులు హాజరైనారు.

ఇంతమట్టుకు సాధించిన విశేషాలనూ, ఇప్పటి పరిస్థితినీ గురించి చర్చించుకోవడమే కాక ఇంకా అక్కడక్కడ చెదరు మదరుగా విజృంభిస్తూవున్న కమ్యూనిస్టు దుండగాలను అణుగంట రూపు మాపడానికి ఇంకా ఎటువంటి చర్యలు గల చిత్తుప్రతిని తయారు చేసారు. దీన్ని ఈ ప్రతినిధి ప్రతిఘటించారు.

1948 లో జెనీవాలో ఒకపత్రం ఇట్టిదే తయారైంది. అమెరికన్ ప్రతినిధి గిండాల్ దానికంటే ఇది అధ్వాన్నంగా వున్నదన్నారు.

ఈ చిత్తుప్రతిలో ఒక దేశానికి మరో దేశానికి మధ్యవున్న స్నేహ సంబంధాలను చెడగొట్టడానికి సమర్థము లైనగాని, ఒక దేశంయొక్క అభిమానాన్ని దెబ్బ తీసే టటువంటిగాని వార్తలను ప్రకటించరాదని ఉద్ఘాటించబడింది.

బ్రిటన్ అమెరికాల తీర్మానంపట్ల కాశ్మీర్ ప్రజల తీవ్ర ప్రాతికూల్యం

రాజ్యాంగపరిషత్తుఏర్పడితీరాలని శ్రీనగర్‌లోఆందోళన

శ్రీనగర్, మార్చి 18: కాశ్మీర్ విషయమై బ్రిటన్ అమెరికాలు భద్రతామండలిలో ప్రతిపాదించిన తీర్మానంపట్ల అధిక్షేపణ నూచకంగా కాశ్మీర్ జాతీయ మహాసభ అధ్వర్యాన ఈ వేళ నగరమంతట ప్రదర్శనలు ఊరేగింపులు జరిగాయి; బ్రిటన్ అమెరికాల తీర్మానాన్ని ఛీకొడుతూ ప్రజలు చేసిన నినాదాలతో నగరం ముఖరితమై పోయింది.

కాశ్మీర్‌లో విదేశీ సేనలు అడుగు పెట్టరాదనీ, పాకిస్తాన్‌ను దురాక్రమణదారుగా ప్రకటించ వలెననీ ఇలా పలురకాలుగా వ్రాసివున్న అట్టలను చేత పట్టుకొని ప్రదర్శన కారులు నగర వీధులనుండా ఊరేగింపు చేసుకుంటూ వెళ్ళారు.

"రాజ్యాంగ పరిషత్తు నిర్మాణాన్ని ఏమైనా సరే ఆపకూడదు; మన భవిష్యత్తును మనం యథేచ్ఛగా నిర్ణయించుకొనేహక్కు మనకు సంపూర్ణంగావుంది. స్వార్థ బుద్ధితో ప్రవర్తిస్తున్న కొన్ని రాజ్యాల మూలంగా మన స్థితిగతులు అంతకంతకు క్లిష్ట మౌతున్నాయి. కాశ్మీర్ ప్రజలు ఈ కష్టాలను ఎదుర్కోడానికి సడుములు బిగించాలి" అని జాతీయ మహాసభ కార్యకర్తలు ప్రజలకు హెచ్చరిక చేశారు.

రాజ్యాంగ పరిషత్తుకు వోటర్ల జాబితాలు

జమ్ము, మార్చి 18: జమ్ము రాష్ట్రంలో రాజ్యాంగ పరిషత్తు వోటర్ల జాబితాలు తయారుచేయడం పూర్తికావచ్చింది. వోటర్ల జాబితాలు మే మాసాంతంలోపుగా ప్రకటించబడతాయని అధికారిత్వ నేడు వెల్లడించబడింది.

నేపాల్‌కు ఇండియా ఇంజనీరులు

ఖట్మాండు, మార్చి 19: రాకాన్సల్, ఖట్మాండులమధ్య మోటారుబస్సు ప్రయాణం చేయడానికి పనికివచ్చేరహదారి నిర్మించడంలో నేపాల్ ఇంజనీర్లకు సలహా ఇచ్చే నిమిత్తం నిపుణులను పంపవలసినదని నేపాల్ రవాణా, రహదారి సౌకర్యాలశాఖ భారత ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. (యు.పి.ఐ.)

వార్తాసేకరణ ప్రకటన స్వాతంత్ర్యం

అమెరికా ప్రతినిధుల వివరణ

న్యూయార్కు, మార్చి 18: వార్తా సమాచార సేకరణ ప్రకటన విషయాలలో స్వాతంత్ర్యం లేకుండా చేయడానికి సమితిలోని ఆసియా, అరబ్, కోమిన్‌ఫారం దేశాలు ప్రయత్నిస్తున్నాయని సమితి ముసద్దీ సంఘంలో అమెరికా ప్రతినిధిగా పని చేస్తున్న కార్టోల్ చిండర్ నేడు కొన్ని ఆరోపణలు చేసారు.

వీరి ఆటలను గనుక సాగనిచ్చినట్లయితే, అమెరికా పత్రికలు ఇక ఫరూకీ రాజు ప్రణయజీవితం, 'యుగోస్లావియా పరిహద్దుల్లో కోమిన్‌ఫారం బలాలు' మొదలైనటువంటి వార్తలు అమెరికా పత్రికలలో కనపడే సావకాశం లేకుండా పోతుందని ఈయన భావిస్తున్నారు.

జరిగిన మూడు వారాలుగా 15 రాజ్యాల ప్రతినిధులు లేక్‌సక్సెస్‌లో సమావేశమై సమాచార స్వాతంత్ర్యాన్ని గూర్చి 19 అధికారాలు గల ఒక చిత్తుప్రతాన్ని తయారు చేసారు. దీన్ని ఈ ప్రతినిధి ప్రతిఘటించారు.

1948 లో జెనీవాలో ఒకపత్రం ఇట్టిదే తయారైంది. అమెరికన్ ప్రతినిధి గిండాల్ దానికంటే ఇది అధ్వాన్నంగా వున్నదన్నారు.

ఈ చిత్తుపత్రంలో ఒక దేశానికి మరో దేశానికి మధ్యవున్న స్నేహ సంబంధాలను చెడగొట్టడానికి సమర్థము లైనగాని, ఒక దేశంయొక్క అభిమానాన్ని దెబ్బ తీసే టటువంటిగాని వార్తలను ప్రకటించరాదని ఉద్ఘాటించబడింది.

చైనా, రష్యాలలో కలసి మొత్తం 80 లక్షలమంది సైనికులు

బ్రిటిష్ యుద్ధకార్యాలయ ప్రకటన

లండన్, మార్చి 18: చైనా, రష్యాల సాయుధబలాల వివరాలు ప్రకటిస్తూ, ఆ ఉభయ దేశాలలోని సైనికుల సంఖ్య 80 లక్షలకు పైగా ఉన్నదని బ్రిటిష్ ప్రభుత్వ యుద్ధకార్యాలయం నేడు సూచించింది.

యుద్ధ కార్యాలయం ఇలాప్రకటించింది: "రష్యా పదాతి, నౌకా, విమాన బలాలలోను, ఎమ్. వి. డి- ఎమ్. జి. బి. శాఖలలోను 40 లక్షలమంది సైనికులకు పైగా ఉన్నారు. పదాతి బలంలో మాత్రమే 28 లక్షలమంది సైనికులు ఉన్నారు. పదాతి బలంలోని డివిజన్ల సంఖ్య 175. ఈ సైన్యాలకు తగినన్ని శతఘ్నులు, విమాన విధ్వంసక శతఘ్నులు, ఇతర యుద్ధ పరికరాలు ఉన్నవి.

"రష్యన్ పౌరులకు 15 సంవత్సరాల వయస్సునుండి సైనికశిక్షణ ప్రారంభమౌతుంది. వారికి పశ్చిమ దేశాలలో కన్న ఎక్కువ శిక్షణ లభిస్తుంది.

"రష్యనులకు అసంఖ్యాకమైన టాంకులు, శతఘ్నులు ఉన్నవి. ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో అరువు కొలు పద్ధతిపై అమెరికా చేసిన సహాయం వారికి ఎక్కువగా దోహదం చేసింది. సైన్యాధికారుల వేతనాలు పశ్చిమ దేశాలలోకన్న చాల ఎక్కువగా ఉన్నవి.

"చైనాలోకూడా 40 లక్షలమంది సైనికులకుపైగా ఉన్నారు. వీరిలో 25 లక్షలమంది రెగ్యులర్ సైన్యంలోనివారు. చైనా సైనికులు జపాన్, అమెరికన్ యుద్ధ పరికరాలను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఇప్పుడు రష్యన్ యుద్ధ పరికరాలు కూడా వారికి లభ్యమౌతున్నవి.

"ఎంతో సైన్యాన్ని అయినా నిర్మించేశక్తి చైనాకు ఉన్నది."

WATCH-WORDS FOR Value...



విలువకుసాంకేతికములు

"వాకవారు" రకము మంచిప్రతిపలం యివ్వగలదు. మంచి గడియారంలో వుండవలసిన లక్షణాలు వాక దనంకోసం వదులుకొని వైపెండ్ వారి సాధ్యమైనంత చౌకధరలో అమ్మటానికి యిప్పుడు తయారు చేయబడదు. మీరు మీ వైపెండ్ వారికి ఎంత చెల్లించినా, సమ్మకము, దృఢనిర్మాణము, ఆకర్షణీయమైన ఆకారమునకు మీరు బదోసా కలిగి వుండవచ్చును.

మినియేచర్ క్రిస్టల్ సెకండస్ నికిల్ సిల్వర్, ఎవర్‌బ్రైట్ స్టీల్ బ్యాక్ రు. 117/-

సెకండస్ న్యూ కాలిబర్ స్క్వేర్ 'ఎ' రోలెక్సోలు. 20 క్రైస్తవు రు. 140/-

WEST END WATCH CO.
BOMBAY ... TTA

ఆల్ ఇండియా జనరల్ ఇన్‌స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.,

హెడ్డాఫీసు: బొంబాయి.

ఛైర్మన్: రాందేవ్ ఆనందిలాల్ పోద్దార్‌గారు.

డైరెక్టర్-ఇన్-చార్జి: ఎం. సుబ్బారావుగారు, ఎం. ఏ. బి. కాం.

మేనేజరు & కార్యదర్శి: కే. ఆర్. వి. ఆచార్యగారు, ఎం. ఏ., బి.ఎస్.సి. ఎఫ్. సి. ఐ. ఐ. (లండన్.)

అనుమతిపొందినమూలధనం	రు. 2,50,00,000	చెల్లించినమూలధనం	రు. 31,25,000
చందావేసినమూలధనం	,, 1,25,00,000	నిధులు	,, 74,00,000 పైగా

జీవితం * అగ్ని * నౌకా * మోటార్

కార్మికుల నష్టపరిహారము, శారీరక ప్రమాదము మున్నగువాటి భీమా వ్యాపారము చేయబడును.

మద్రాసు బ్రాంచి: "ఆల్ ఇండియా జనరల్ ఇన్‌స్యూరెన్సు బిల్డింగ్సు" [illegible]

మద్రాసు సిటీ ఆఫీసు: 29, లింగిచెట్టివీధి, మద్రాసు 1.

బ్రాంచి మేనేజరు: పి. వి. కే. మన్మథం. బి. ఏ.,

టి. వి. శంకరనారాయణన్ బి. ఏ., బ్రాంచి కార్యదర్శి. — యు. వి. రామస్వామి, డైరెక్టరు సూపరింటెండెంటు.

మదురై ఆఫీసు: (179, నాట్టువేలి వీధి.) ... ... జె. ఎస్. సూర్యారావు, కార్యదర్శి.

మెంగుళూరు ఆఫీసు: (మైదాన్ గార్డు.) ... ... పి. ఆర్. హెచ్. డే, కార్యదర్శి.

బెంగుళూరు ఆఫీసు: (శ్రీ కృష్ణా బిల్డింగ్సు అవెన్యూ రోడ్డు.) ... ... ఎం. కే. రామారావు, కార్యదర్శి.

ఇతర ముఖ్యమైన ఆఫీసులు: అలెప్పి, కొచ్చిన్, పలై (తిరువాన్కూరు) రాజమండ్రి, ట్యూటికారన్ పైరా

బ్రిటిష్ మంత్రివర్గ సమాలోచనలు

లండన్, మార్చి 18: పర్షియాలోని ఆంగ్లో ఇరానియన్ నూనె సంస్థ జాతీకరం చేయడా

(2 వ పేజీ చూడుడు)

ంటల పంచాంగం

విక్రతి సం॥ ఫాల్గున శు॥ద్వాదశి
1951 సం॥ మార్చి 20 మంగళవారం
మం॥ద్వాదశి సా॥6-22 ఆశ్రే సా 6-27వర్జ్యం
ఉ 6-41 ల 8-22 కు.
శు॥ త్రయోదశి మార్చి 21 బుధవారం
బు॥ త్రయోదశి సా 6-20 మఘ సా॥7-2 వర్జ్యం
ఉ 6-44 ల 8-22 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన నరవలి.
యప్రియము తన మనంబున కగు దా
నొరులంబు నవిపేయుటనికి పరాయణము
పరమధర్మవదనములు కెల్లన్. (మహాభారతము)

విక్రతి సం॥ ఫాల్గున శు॥ ద్వాదశి
మంగళ వారం

రాయలసీమ కళాశాలలు

రాయలసీమ కళాశాలలను ఆంధ్ర విశ్వకళాపరిషత్తులో చేర్చుటకు ఆ ప్రాంత ప్రతినిధులు సుముఖముగ నున్నారను వార్త యావదాంధ్రమునకు సంతోషదాయకమైన దనుటకు సందేహము లేదు. కోస్తాప్రాంతముల ఆంధ్రులకు, రాయలసీమ ఆంధ్రులకు నున్నహితత్వము యేర్పడి పరస్పర విశ్వాసము వృద్ధియై ఆంధ్రుల ఐక్యతకు ఈ సంఘటన దోహదము చేయగలదు. విద్య, వైజ్ఞానిక రంగములందు ఏర్పడు ఐక్యత ఆర్థిక, రాజకీయ రంగములకును వ్యాపించి విశాలాంధ్ర నిర్మాణమునకు పరిస్థితులు అనుకూలము కాగలవు.

ఆ ప్రాంత కళాశాలలను ఆంధ్ర విశ్వకళా పరిషత్తు యాజమాన్యమున నుంచుటకు రాయలసీమ ప్రతినిధులు కొన్ని షరతులను విధించినట్లు తెలియవచ్చినది. వారు అట్టి షరతులను విధింపక, నిర్నిబంధముగ ఈ మార్పునకు సమ్మతించియుండిన పాఠకవ్యాదయతకు తగియుండెడిది. అట్లు చేయనందుకు కోస్తా ప్రాంతములవారు రాయలసీమ ప్రతినిధులను అపార్థము చేసుకోనవసరము లేదు. పది, పదిహేను సంవత్సరముల తరువాత యైనను రాయలసీమ కళాశాలలను ఆంధ్ర విశ్వకళాపరిషత్తులో చేర్చుట వాంఛనీయమని వారు గ్రహించినందుకు వారు అభినందనీయులు. యథార్థమునకు ఈసమస్యపై కళాశాలలవిద్యార్థుల, అధికారులఅభిప్రాయములే ముఖ్యముగ పరిగణింపతగియున్నవి. రాయలసీమ విద్యార్థులు ఈ మార్పునకు సుముఖముగ నుందురనియె మా విశ్వాసము.

గత పదిహేను సంవత్సరములలో ఆంధ్ర విశ్వకళాపరిషత్తు ఎంతో అభివృద్ధిచెందినది. అన్ని శాస్త్రములందును ఉన్నత విద్యాభ్యాసమునకు ఆంధ్ర విశ్వకళాపరిషత్తునందు నేడు అవకాశములున్నవి. రాయలసీమ కళాశాలలుకూడ చేరిన ఆంధ్ర విశ్వకళాపరిషత్తును ఇంకను అభివృద్ధి చేయ వీలగును. కనుక కొందరు సూచించినట్లు ఇప్పుడే తిరుపతి దేవస్థానము ధనముతో రాయలసీమ ప్రాంతమునకు ప్రత్యేకముగ వెంకటేశ్వర విశ్వకళాపరిషత్తును స్థాపించుటకు ప్రయత్నముచేయ నవసరము లేదు. ఉత్తరప్రదేశ్‌లో నాలుగు విశ్వకళాపరిషత్తు లున్నవి. అల్హాబాద్, లక్నో, అలిఘఢ్, కాశీ విశ్వవిద్యాలయములవలెనే ఆంధ్రప్రాంత మునకు-హైదరాబాద్ సమస్థ పరిష్కారమైన-ఆంధ్ర, ఉస్మానియా, వెంకటేశ్వర విశ్వకళాపరిషత్తులు ఉండవచ్చును. తిరుపతిలో ఏర్పాటు చేయదలచిన చిదంబరములోని అన్నామలై విశ్వవిద్యాలయమువలె వెంకటేశ్వర విశ్వకళాపరిషత్తును స్థాపించుట [illegible] శ్వవిద్యాలయ [illegible] ద్యాలయము [illegible] ఏ కారణము వలనగాని ఆ సంకల్పము పూర్తిగ సిద్ధింపలేదు. వెంకటేశ్వర విశ్వకళాపరిషత్తును ఆ ప్రకారము ఏర్పాటు చేయుట యుక్తము. కనుక రాయలసీమ ప్రతినిధులు తిరిగి ఈ మాసాంతమున రాయలసీమను కళాశాలల విషయమై అంతిమ నిర్ణయము చేయునపుడు ఈ విషయమును గుర్తించి వ్యవహరించెదరని ఆశించుచున్నాము. ఈలోపున రాయలసీమ ప్రతినిధులు కోరుచున్న ప్రత్యేక విద్యాసౌకర్యముల విషయమై కోస్తాప్రాంతనాయకులును ఆంధ్ర విశ్వకళాపరిషత్తు అధికారులును అవసరమైన హామీ నివ్వవలెను. రాయలసీమ నాయకులు ముందుగ తమ ప్రాంత కళాశాలలను ఆంధ్ర విశ్వకళాపరిషత్తులో చేర్చుటకు నిర్ణయించినగాని ఆంధ్ర విశ్వకళాపరిషత్తు సాంకేతిక విద్యాకళాశాలలను ఆ ప్రాంతమునందు స్థాపించుటకు వీలు లేదు. 1951 జూన్ మాసములోపున విశ్వకళాపరిషత్తు శాసన సవరణ సాధ్యముగాక పోవచ్చును. 1952 నుండియైనను ఈ నిర్ణయము అమలు జరుగవలెనన్న ఈలోపున పూర్తి కావలసినమార్పు లెన్నియో యుండును. కనుక మార్చి 30 న జరుగు రాయలసీమ ప్రతినిధుల సమావేశమునకు విశ్వకళాపరిషత్తు అధికారులతోబాటు కోస్తా ప్రాంత ప్రతినిధులును హాజరై ఈ సమస్యను శీఘ్రముగ అందరికి తృప్తికరముగ నుండునట్లు పరిష్కరింపవలెను.

భారత దేశానికి అమెరికన్ ధాన్యం

త్వరలో అందగలదని నార్మన్ థామస్ నమ్మకం

బొంబాయి, మార్చి 18: "భారత దేశమునకు ఆహార పదార్థములు సంపుటలో అలస్యము జరుగుచుండుట శోచనీయమే. ఇందుకు కొంత వరకు రాజకీయ విభేదములు, కొంత వరకు అధ్యక్షుని అధికారముల విషయమై వాదోప వాదములు వినప్పటికి అమెరికన్ కాంగ్రెస్ భారత దేశమునకు ఆహార ధాన్యములు మంజూరు చేయునని, త్వరలో భారత దేశమునకు ఆహారము అందునని ఆశించుచున్నాను." అని అమెరికన్ సోషలిస్టు నాయకుడు నార్మన్ థామస్ గారు నేడిచ్చట చెప్పిరి. వైజ్ఞానిక స్వాతంత్ర్య మహాసభకు గాను వీరు భారత దేశము వచ్చియున్నారు. ఇచ్చటి నుండి వారు ఢిల్లీ వెళ్ళెదరు.

అమెరికాలో డెమొక్రాటిక్ సోషలిజము దుర్బలముగా నున్నప్పటికి పరోక్షంగా అది దాని ప్రభావము చూపుచున్నదని థామస్ గారు చెప్పిరి. అమెరికాలో డెమొక్రాటికు సోషలిజము పెంపొందే యెడల అమెరికాకు ప్రపంచమునకు గూడ మేలు కలుగునని నార్మన్ థామస్ గారు చెప్పిరి.

రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షత

ప్రకాశంవర్గంవారి సంప్రతింపులు

మెన్నపట్నం, మార్చి 19: శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి సమక్షమున ప్రకాశం వర్గం వారు ఆవలంబించవలసిన వైఖరినిగూర్చి నిన్న సమాలోచనలు జరిగెను. సమాలోచనల అనంతరం ప్రకాశంవర్గ నాయకులొకరు ఆంధ్రపత్రిక ప్రతినిధితో ఇటుల తెలిపిరి:- "మంత్రివర్గ పతనముతో రాజీ సంప్రదింపులు ప్రారంభించుటకు ముందు రంగాగారు ప్రకాశంగారిని సంప్రదించలేదు. తాను అభ్యర్థిగా నిలచుచున్నానని చెప్పే ముందర ప్రకాశంగారిని రంగాగారు సంప్రదించలేదు. ప్రకాశంగారు తనవాడేనని చెప్పుకొనే పెద్దమనిషి సామాన్య మర్యాద సూత్రాల ననుసరించియైనా ప్రకాశంగారికి తెలుపవలసి ఉన్నది. రాజీ సంప్రదింపులలో తనకు తొమ్మిది ప్రకాశంవర్గానికి రెండూ ఆయన ఇప్పిస్తారట! రంగా తను తొలినుంచి ప్రత్యేకవ్యక్తిగా, వర్గంగా భావించుకోక పోతే ప్రకాశంవర్గమని విడదీసి రెండు ఇప్పిస్తానడమేమిటి! రెండు ఇప్పించడానికి గాని రెండు తీసెయ్యడానికిగాని ఈ రంగాగారి అజ్ఞ ఏమిటి? కృష్ణాస్నానానికి కొండుభొట్లు అజ్ఞ ఏమిటి? బెజవాడలో ప్రకాశంగారి అభిమానులలో అధ్యక్షులైనవారు, చిరాలలో ప్రకాశంగారి ఆగ్రహానికి గురిఅయినట్లు వర్తించినా ప్రకాశంగారు రంగాగారిని వదలిపెట్టలేదు. ఇక ప్రకాశంగారు రంగాగారి నాయకత్వాన్ని భరిస్తానడంకోవడం భ్రమ. రంగాగారు ఇప్పటికైనా ప్రకాశంగారితోను, ఇతర పెద్దలతోను సంప్రదించి వారి హితవాక్యమును ఆలిస్తే సరేసరి లేకపోతే అటు రంగాగారికి ఇటు మంత్రివర్గ పక్షానికి మా అండఉండదు. తటస్థంగాఉండి, ఈ వర్గ రాజకీయాలకు అతీతులుగా ఉండదలచినాము. రంగాగారితో ఉంటామని రంగాగారనుకున్నా వేరెవ్వరన్నా అనుకున్నా వారికి జ్ఞానోదయం కాగలదు."

కరాచిలో కొత్త దినపత్రిక

కరాచి, మార్చి 19: పాకిస్తాన్ వార్తా పత్రికా సంపాదకుల సంఘాధ్యక్షులు పీర్ అలీ మహమ్మద్ రఫీదీ గతి సాయంకాలం కరాచిలోని కొత్త ఇంగ్లీషు దినపత్రిక "మెస్సేజ్"కి ప్రారంభోత్సవం చేశారు.

కాలక్షేపం

పొరుగింటి పుల్లకూర రుచి అన్న సామెత తెలుగుదేశంలో ఎప్పుడు పుట్టిందో ఆలోచించి చెప్పడం, ఈ తెలుగుజాతి అన్నది ఎప్పుడు పుట్టిందో అన్న విషయాన్ని నేల్చి చెప్పడంకన్నా కష్టం. ఆకష్టాన్ని కనిష్ట సామాన్యగుణజంగా కొట్టిపారవేస్తే, మిగిలేది పొరుగిల్లు, పుల్లకూర, తెలుగుజాతి అని మాత్రం నిష్కర్షగా చెప్పవచ్చు.

* * *

ఏమాటైనా, ఏదోమూజువాణీగా చెప్పినే, సహించేకాలం ఇది కాదుకాబట్టి, చారిత్రికంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా, ఇంకా ఎన్ని "ఇకం"గా లున్నాయో, అన్ని 'ఇకం'గాలుగాను విచారించి చెబితేనే గాని ఈ కాలం సామాన్యమానవుడు అంటే ఇంగ్లీషులో "కామన్ మేన్" తృప్తిపడడు కాబట్టి, ఈ పొరిగింటి పుల్లకూరకు, తెలుగుజాతికి వుండుకున్న సంబంధాలను, అంతిలోతుకు పోయి విచారిస్తేనే, ఈ మాటలు అన్నవాడిప్రాణాలు నిలవడానికి సావకాశం అనేది ఏమన్నా వుంటుంది.

* * *

చరిత్రనంతా కంఠకాగడాపెట్టి జెదికి చూడకుండానే, తెలుగుపొరుగింటి పుల్లకూర రుచిలేనం కళ్లకు కిట్టినట్లు కన్పిస్తుంది. ఒక్కమతాలను ఉదాహరణగా తీసుకుచూద్దాం. ముందు వైదికమతం ఆకాశంలో కన్పించగా, దాన్ని తెలుగువాడు పట్టుకు క్రిందకు లాగినట్లు ఇంకోడు ఎవ్వడు లాగలేదు. దాని తర్వాత బౌద్ధం. ఈ బౌద్ధంతో బుద్ధులు తయారై దేశంలో వూరూరుకో 'లంజదిబ్బ' చొప్పున గుళ్లు గోపురాలుగా వెలియించిన విషయం కన్పిస్తూనేవుంది. ఆ తరువాత కుమారిలభట్టు, తిలలుగానుగలు ఆడటం ఇవ్వన్నీని; ఆ తరువాతి శైవం, వీరశైవం, దాని ప్రతిగా వైష్ణవం, వీర వైష్ణవం; ఇందులో ఒకటి తెలుగుదేశంలో పుట్టిందికాదు. అన్ని పొరిగింటి పుల్లకూరలే. ఇప్పుడు ఈ పరిస్థితి ఏమన్నా మారిందా అంటే, యెక్కడనుంచో దిగుమతి అయిన నానాదౌర్దన్య సిద్ధాంతాలకు మన దేశంలో పెట్టిందిపేరు.

* * *

ఈ వ్యాహారం అంతలోను విచిత్రమైన విషయం ఏమిటంటే, ఏకొత్త సంగతి అన్నా ప్రాదుర్భవించనీయండి, ఆప్రాదుర్భవించిన సంగతిలోను అసహనభావం మనకు పట్టినట్లు అంటే తెలుగుజాతివాళ్లు అనుకునేవాళ్ళకు పట్టి ఇంకొకళ్ళకు పట్టినట్లు కన్పించదు. ఇకనుంచి ఏదన్నావుంటే, అది పేర్లు పెట్టుకోవడం దగ్గరతో ఆగిపోతుంది. ఇప్పుడు దేశంలో ఎంతమంది బాలగంగాధర తిలక్‌లు, ఎంతమంది గాంధీలు, యెంతమంది సురేంద్ర నాథ బెనర్జీలు లేరు. అట్టిపేర్లు పెట్టుకుంటే, ఆ పేర్లుగల అసలు వ్యక్తుల ప్రతిభ అంతా మేరు శిఖరాలు వంగినట్లు తమ పిల్లల వంకకు, తమ వంకకు వంగుతుందనుకు నేవాళ్లు లేరు?

* * *

ఈ పేర్లదాకా పోవడం ఎందుకు? ప్రక్క పొరిగింటావిడ మొగుడు ఏకలక్తాలో పోయినప్పుడు, ఒక కొత్తరకం చీర కొనుక్కువస్తే అట్టిచీర మూడు లోకాలైనా గాలించి తీసుకురావాలని భర్తలను చలాయించే భార్యలు తెలుగుదేశంలో వున్నట్లు మరిచ్చటన్నా వున్నారా! అని నా అనుమానం. ఫలానా ఆవిడ నగలు, ఫలానా ఆవిడ చీరలు, ఫలానా ఆవిడ జాకెట్టు, ఈవిధంగా అభిరుచిని కొరియా యుద్ధంలో సైన్యంలాగా మోహరించి, ఆటంబాంబుల బెదిరింపులకు దిగేవారు ఎంతమంది లేరు. అసలు ఏతత్త్వమైనా సరే, జాతిజాతి అంతలోను ఇవాతళించాలంటే, ఆ తత్త్వంస్త్రీలకు పట్టేటట్లు చూడాలని తెలిసినవాళ్లు అంటూవుంటారు. సైనా మాల్ సేటింగ్, ఛాంగ్‌కైషేక్‌ను ఈవిధంగా కొట్టినట్లు కొంతమంది వ్రాయగా చదివిన జ్ఞాపకం గూడావుంది. అందువల్ల ఈ పొరిగింటి పుల్లకూర రుచి తత్త్వాన్ని ఎవరు తెలుగుజాతికి పట్టించారోగాని, వాళ్లు దాన్ని ముందు మన ఆడజాతికి పట్టించివుండకపోతే దానికి ఇంతటి ప్రభావం ఇచ్చటవుండేది కాదేమో నని విస్తుంది. అదీకాక, ఈ తత్త్వం బాగా పట్టిన జాతి ఏదయ్యా అని ఎవరన్నా అడిగితే తెలుగుజాతి అని సగర్వంగా చెప్పుకోగల వాళ్లం మనం ఒక్కళ్లమే అవటం గూడా విశిష్టమైన విషయమే.

విశిష్టత అన్నది పైకిరావడానికి మార్గం. అది లేకపోతే వారు వీరు అని భేదం ఎంచి చెప్పడం కష్టం. చెళ్లపిళ్లకవి అందుకనే "వారు వీరును ఒకతీరువారు గాదు"అన్నారు అంటే వారు, వీరు ఒక తీరువారు కాకుండా వుండాలంటే, ఏదోఒక వైశిష్ట్యం వుండాలనేగా అర్థం. అట్టి వైశిష్ట్యాలు ఎవరికి ఎటువంటివన్నా వుండనియండి, మనకు మాత్రం ఎవరికి లేనివైశిష్ట్యం వుంది. అదే పొరిగింటి పుల్లకూర రుచితత్త్వం. ఈ తత్త్వమే గనుక మనకు లేకపోతే, మనకీపాటికి, ఆంధ్ర రాష్ట్రమూ వచ్చేది రామపాదసాగరమూ పడేది. వానలు కురవకుండా పరిచేలూ పండేవి. రోజుకు మూడుపూట్ల అన్నమూ తినే వాళ్లం.

మూలబడిన పాకిస్తాన్ నౌకా సర్వీసులు

భారతదేశపు బొగ్గుతో పునః ప్రారంభం

ఢాకా, మార్చి 18: పాకిస్తాన్-భారత వాణిజ్య ఒప్పందం ననుసరించి 10 వేల టన్నుల భారతబొగ్గు తూర్పుపాకిస్తానుకు రావడంతో బొగ్గులేక నిలిచిపోయిన ప్రయాణీకుల స్టీమర్ సర్వీసులు తిరిగి ప్రారంభింపబడినవి. ఫిబ్రవరిలో దక్షిణాఫ్రికా బొగ్గు వచ్చుటచేత ఆగిపోయిన రైళ్లను ప్రారంభించియుండిరి. ఒడంబడిక ననుసరించి పాకిస్తానుకు భారతదేశమునుండి యింకా బొగ్గువచ్చును.



కాంగ్రెసు వాదిగా తన ప్రవర్తనను తిప్పపట్టి కాంగ్రెసు కార్యవర్గం ఖండిస్తూ తీర్మానించినందుకు, కార్యవర్గంమీద న్యాయస్థానంలో తగిన చర్యకు దిగవలసివస్తుందని బెదిరిస్తు ప్రకాశంగారు కాంగ్రెసు ప్రధానకార్యదర్శి మోహన్‌లాల్ గౌతమ్‌గారికి సమాధానం పంపారని వార్త:— 'ఇండియన్ న్యూస్ క్రానికల్' నుండి

ఎ. కె. గోపాలను విడుదల

రెండవ నిర్బంధంపై హైకోర్టు తీర్పు

మదరాసు, మార్చి 19: ఎ. కె. గోపాలను (కమ్యూనిస్టు డిటెన్యూని) ఫిబ్రవరి 22 వ తేదీన హైకోర్టువారు విడుదల చేయగానే వెంటనే నిర్బంధించుట అక్రమమని చెప్పి, రెండవ నిర్బంధపు టుత్తరువువానిపై తీర్పు వెలువడకముందే, రెండవ ఉత్తరువు సృష్టింపబడినది కనుక, అదియు రద్దుకావలసినదే. ముద్దాయిని విడుదల చేయవలెను" అని న్యా॥ పి. సత్యనారాయణరావుగారు నేడు గోపాలను హెబియసు కార్పసు పిటిషనుపై తీర్పుచెప్పిరి. న్యా॥ రాఘవరావుగారు గూడ ఆ తీర్పుతో ఏకీభవించి ప్రత్యేకంగా తీర్పు చెప్పిరి. గోపాలను విడుదలకాగానే ఎదురు వీధిలో నున్న తమ వకీలుకచేరికి పోవునపుడు జనులు గోపాలనుకి జే యని కేకలువేసిరి. అతను చాలసేపు వకీలు ఛేంబరులో నే యుండెను.

తీర్పునందు న్యా॥ సత్యనారాయణరావుగారు యిట్లు తెలిపిరి:- "ప్రభుత్వ డిప్టీ కార్యదర్శి యిచ్చిన అఫిడవిటులో తమ న్యాయ సలహాదారులను అడ్వొకేటు జనరలు, పబ్లికు ప్రాసిక్యూటరు, న్యాయశాఖ కార్యదర్శియు తమకు ముద్దాయి విడుదలగునని ముందుగ చెప్పియుండిరనియు, అతను విడుదలయినచో కనబడకుండాపోయి, అరాచక కృత్యాలు చేసి, ప్రమాదకరమగు వ్యక్తిగ ప్రవర్తించును కనుక తిరిగి అరెస్టుకి ఉత్తరువు 22వ తేదీ 10-15 గ. జారీ చేసితిమనియు, చెప్పియుండెను.

"ప్రభుత్వంవారి ఉత్తరువు తనకు పోలీసు సి. ఐ. డి శాఖాధికారి యిచ్చి అరెస్టు చేయమన్నందున తిరిగి అరెస్టు చేసితినని పోలీసు అసిస్టెంటు కమిషనరు వాఙ్మూల మొసంగెను. తానానాడు కోర్టులో తీర్పు చెప్పినప్పుడు హాజరయి యుంటానని చెప్పెను. కనుక విడుదలచేయక ముంచే, విడుదల చేతునని తెలిసి కోర్టుతీర్పు నిరుపయోగ మొనరించు ఉద్దేశముతో తిరిగి అరెస్టు చేయదలచిరనియు, రెండవ నిర్బంధపుటుత్తరువు పోలీసు అధికారుల జేబులో తీర్పు చెప్పకముందే యుండె ననుటకు సందేహంలేదు. ఈ ఉత్తరువు జారీ చేయబడినట్లు అడ్వొకేటు జనరలికి తీర్పు వెలువడుటకు ముందుగా ఏల తెలియజేయలేదని అడుగ, అట్లు తెలియజేయాలని ప్రభుత్వానికి కారణాలు ముందుగా తెలిపియుండినచో బాగుండును. మొదటి ఉత్తరువును యేకారణాలవల్ల అక్రమమని తీర్పులో చెప్పదలచితిమో అడ్వొకేటు జనరలు ప్రభుత్వానికిసలహాయివ్వలేదని అంగీకరించబడెను. మొదటి ఉత్తరువులో నిర్బంధ కాలము పేర్కొనలేదు. కనుక అక్రమమని తీర్పు చెప్పబడునని వారు ఊహించినట్లయిన, రెండవ ఉత్తరువులో అతిప్పుడిద్దుకొనలేదు. కనుక విడుదల కారణాలతో ప్రసక్తి లేకుండా, విడుదల చేయాలను తీర్పు నిరుపయోగ మొనరించుటకే, ముందుగానే పోలీసు వారికి వెంటనే తిరిగి అరెస్టు చేయ ఉత్తరువు చేసిరి.

"ముద్దాయి తన జిల్లాకు పోయిన తిరిగి అరెస్టుచేయుట కష్టమనుట నమ్మదగినదికాదు. అనేకమంది పోలీసులు సి. ఐ. డి లున్న ప్రభుత్వానికి ఒక వ్యక్తిని, కొద్దికాలం కోర్టు ఉత్తరువు ప్రకారం స్వాతంత్ర్యం అనుభవించిన తరువాత అరెస్టు చేయలేమనుట తమ అశక్తత వెల్లడిచేయుట అగును. నిజంగా అతనంత ప్రమాదకరమయిన వాడయినచో తిరిగి వెంటనే అరెస్టు చేయదలచినచో ఆవిషయం కోర్టుకి ఎందుకు తెలుపరాదు?" కోర్టు ఉత్తరువులను ప్రభుత్వం మన్నింపవలసిన అవసరముల గూర్చి యిదివరకు హైకోర్టు తీర్పులను ఉదహరించిరి.

న్యా॥ చి. రాఘవరావుగారు, ఈ కోర్టులకు న్యాయనిర్ణయం చేయు విషయమున వ్యక్తుల ఘనత, గుణాగుణములతో ప్రసక్తి లేదనియు, కోర్టు గౌరవము కాపాడు చేతమ కర్తవ్యమనియు తమ తీర్పులో చెప్పిరి. న్యాయస్థానములు, శాసనసభలు, ప్రభుత్వ కార్యవర్గము మూడును రాజ్యాంగ విధాన మొసంగిన ప్రజలహక్కులు కాపాడవలసి యున్నదనిరి.

న్యాయమూర్తులు తమ తీర్పులను ఒకరి తరువాత నొకరు 1¼ గంటలు చదివిరి.

తీర్పు చెప్పగానే గోపాలను ఒక ప్రకటన చేయబోగా అడ్వొకేటు జనరలు ఆక్షేపణతెలిపి, అతను వకీలుద్వారానే మాట్లాడాలి కాని ప్రకటన చేయరాదనగా జడ్జీలం గీకరించిరి.

రెండవ నిర్బంధపు టుత్తరువు కోర్టు ధిక్కారమనుటనుగూర్చి విచారణ గురువారంనాటికి వాయిదా బడెను. అడ్వొకేటు జనరలు మరికొన్ని వివరాలు తెలుపవలసి యున్నదనెను.

కొలంబో పథకంకింద భారత దేశపు ఖాతాకు స్టర్లింగు నిల్వలవిడుదల

పార్లమెంటులో ప్రశ్న : దేశ్‌ముఖ్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 19: "స్టర్లింగు నిలువలనుండి బ్రిటన్ సాలుకు 3,50,00,000 పౌనులు విడుదలచేస్తుందని కొలంబో ప్రణాళికలో ఉదహరించబడింది. ఈ విషయంలో భారతప్రభుత్వానికి, బ్రిటిష్ ప్రభుత్వానికి ఎట్టి ఒడంబడికకాని జరుగలేదు" అని కేంద్ర ఆర్థికశాఖామంత్రి శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ నేడు పార్లమెంటులో ప్రకటించారు.

ఈ విషయంలో శ్రీ రామనాథ్ గోయెంకా వేసిన ప్రశ్నకు సమాధానంగా ఆయన ఇలా చెప్పారు:-"స్టర్లింగు నిలువల నుండి విడుదల చేసే మొత్తం కొలంబో ప్రణాళిక కార్యాచరణకు బ్రిటన్ ఇచ్చే విరాళంగా పరిగణింప బడదని లండన్ సమావేశంలో స్పష్టం చేయడం జరిగింది. భారత ప్రభుత్వ ఆర్థిక శాఖామంత్రి క్రిందటివిడాది సెప్టెంబరు 21వ తేదీని బ్రిటిషు ఆర్థికమంత్రితో సంభాషణలు జరిపారు. ఆ సంభాషణల ఫలితాలను ఈ ఉభయ దేశాల ప్రభుత్వాలు ఆమోదించినవి. ప్రస్తుతం అమలులో ఉన్న ఒడంబడికకు వెనుకటి ఒడంబడికవంటిదే. మరి ఆరుసంవత్సరాలవరకు స్టర్లింగు నిలువలనుండి సాలుకు ఎంత మొత్తం విడుదల చేయాలనే విషయం పైనే అప్పట్లో చర్చలు జరిగినవి.

"మరి ఆరు సంవత్సరాల తరువాత నాల స్వల్పమైన మొత్తం మిగులుతుంది. ఆ నాడు ఈ సమస్యే ఉండదు. ఆ తరువాత ఇప్పటి వలెకాక ఇంగ్లండుతో మనకు ఒకటే అక్కౌంటు ఉంటుంది.

"మిగిలితే మొత్తం కరెన్సీ రిజర్వ్‌గా ఉంచుకొనడానికికూడా అంగీకారం కుదిరింది."

కొండకర్లగ్రామం పరశురామప్రీతి

10 లక్షల రూ. ల ఆస్తి నష్టం

అనకాపల్లి, మార్చి 17: ఈ 16 వ తేదీ మధ్యాహ్నం అగ్నిప్రమాదంవల్ల, కొండకర్ల గ్రామం దాదాపు పూర్తిగా పరశురామప్రీతి అయినది. గ్రామంలో 500 యిండ్లుకీ, 100 యిండ్లు మాత్రమే మిగిలినవి. ప్రాణనష్టమేమీ లేదుగాని, పందులు మొదలగు కొన్ని జంతువులు చచ్చినవి. ఆస్తినష్టం దాదాపు 10 లక్షల రూ. ల వరకు ఉండును. అగ్నిప్రమాదకారణం తెలియదు.

బర్లిన్ నగరంలో జనకల్లోలము

బర్లిన్, మార్చి 18: బర్లిను నగరములోని రైలు స్టేషనులన్నియు తూర్పు బర్లిను రైల్వే అధికారుల అధికారం క్రిందనే ఉన్నవి. నివిలు పోలీసులు ఆ రైల్వే అధికారుల ఆస్తియైన ఆ రైల్వే ప్రదేశములోనికి వచ్చుటకు అధికారం కలిగియున్నారు. బర్లిను నగరములోని పశ్చిమభాగం పశ్చిమ రాజ్యాల వారి అధికారంక్రింద ఉన్నది. ఆ భాగంలోని రైలు స్టేషనుల లోనికి బర్లిను సివిలు పోలీసులు సామాన్యంగా వస్తూ ఉండిరి. కాని నేడు ఇదే మొదటి సారిగ బర్లిను పోలీసులు ఆ స్టేషనులలోనికి అధిక సంఖ్యాకులుగా వచ్చిరి. పశ్చిమ బర్లిను పోలీసులు రేడియో మోటార్లలో బ్రిటిష్ ప్రాంతంలోని బర్లిను నగర భాగంలోని రైలు స్టేషనులోనికి నేటి సాయంకాలం అతి వేగంగా వెళ్ళిరి. కారణ మేమనగా ఫుట్‌బాల్ ఆట పందెములు ముగిసినపిమ్మట యిండ్లకు పోయెడి జనుల గుంపులను కంట్రోలు చేయుటకై తూర్పు బర్లిను పోలీసులు 12 మంది పిస్తోళ్ళతో సహా ఆయుధ పాణులై ఆ స్టేషనులోనికి వేగంగా వచ్చిరి. తూర్పు బర్లిను పోలీసులు అంతిమంది అతి వేగంగా ఆయుధ పాణులై అనటికి వచ్చుటజూచి పశ్చిమ బర్లిను పోలీసులుకూడా అక్కడకు శీఘ్రంగా వెళ్ళిరి.

ఎ. కె. గోపాలన్ను విడుదలచేయుచు హైకోర్టు తీర్పునుగూర్చి ప్రధాన మంత్రిగారిని విలేఖరులు ప్రశ్నించగా తీర్పు ప్రతి ప్రభుత్వానికి అందిన పిదపగాని యేటి నిర్ణయముచేయ వీలుండదని అభిప్రాయం తెలిపిరి. ఈలోగా పారిపోయి దాగొనినవో ఏమి చేయుదురని ప్రశ్నింపగా ఎవరట్లు దాగొన లేదనిరి. అంతియు పూర్తిగ విచారించి చర్య కైకొనుదుమనిరి.

38-వ అక్షాంశం వరకు కమ్యూనిస్టుల వెనుకంజ

యుద్ధరంగం పొడవునా సమితి బలాల పురోగమనం

టోకియో, మార్చి 19: కొరియాలోని యుద్ధరంగం పొడవునా సమితిబలాలు నెమ్మదిగా ముందుకు చొరుచుకుని పోతున్నవి. నేటి ఉదయంకూడా కమ్యూనిస్టు సైన్యాల జాడలేదు.

సైనా, ఉత్తర కొరియా సైన్యాల ఉపసంహరణ సరిగా 38 వ అక్షాంశరేఖవరకు జరుగుతున్నట్లు గూఢచారిశాఖ పంపిన తాజా వార్తలవల్ల తెలుస్తున్నట్లు అధ్యక్షుడైసెంహోవర్ ప్రకటించింది.

సమితి సైన్యాలకు చెందిన అగ్రగామి దళాలు మధ్య కొరియాలోని ప్రధాన నగరం చుంచాన్ సమీపించినవి.

చున్‌చాన్ ఇంతవరకు కమ్యూనిస్టు సయిన్యాల సరఫరా కేంద్రంగా ఉన్నది. ప్రస్తుతం ఆనగరం నిర్మానుష్యంగా ఉన్నది. చున్‌చాన్‌వద్ద కమ్యూనిస్టు సైన్యాలు సమితి బలాల పురోగమనాన్ని ప్రతిఘటించ వచ్చునని ఇక్కడివారు మొదట విశ్వసించారు.

మార్చి 5,16 తేదీల మధ్య ఉత్తర కొరియా సైన్యాలు 14 సమితి యుద్ధ విమానాలను కూల్చినట్లు మాస్కో రేడియో ప్రకటించింది.

కొరియాలోని సమితిబలాలు కమ్యూనిస్టు సైన్యాలపై విషవాయువు ప్రయోగిస్తున్నట్లు పెకింగు రేడియో ఈరోజున తిరిగి ఆరోపణ చేసింది.

చలామణినుండి పెద్దనోట్ల ఉపసంహరణ

(1-వ పేజీ తరువాయి)

నికి పర్షియా పార్లమెంటు తీసుకున్న నిర్ణయంపై బ్రిటిష్ మంత్రి వర్గం ఈ వారంలో చర్చలు జరుపుతుందని అభిజ్ఞవర్గాలవారు చెబుతున్నారు.

ఈలోగా బ్రిటిషు ప్రభుత్వం ఈ విషయంపై పర్షియాతో రాజకీయ ప్రతినిధుల ద్వారా సంభాషణలు జరుపుతుంది.

పర్షియా ప్రభుత్వాన్ని బెదరించడానికి సైన్యాలు పంపమని నూనె సంస్థల యజమానులు బ్రిటిష్ ప్రభుత్వాన్ని అభ్యర్థించినట్లు వచ్చిన వార్తలను ఇక్కడి అధికార వర్గాలవారు ఖండిస్తున్నారు.

"ప్రావదా" ఆరోపణ

లండన్, మార్చి 18: పర్షియా ప్రధాని జనరల్ రాజ్మారా హత్యకు విదేశాల ప్రోద్బలమే కారణమని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక "ప్రావదా" నేడు ఆరోపణ చేసింది.

"ప్రావదా" ఇలావ్రాసింది:- "ఆయన హత్యవల్ల అమెరికాకు లాభం చేకూరుతుంది. ఈహత్యకు కలకారణాలు బయటపడకుండా కొందరు ప్రయత్నిం చేస్తున్నారు.

"రష్యాపర్షియాల సంబంధాలను చక్కపరచి మైత్రి పెంపొందించడానికి జనరల్ రాజ్మారా కృషిచేశారు. అందువల్లనే ఆంగ్లో అమెరికనుల కోపానికి ఆయన గురి అయ్యాడు.

జనరల్ రాజ్మారా సోవియెట్ యూనియన్‌తో వాణిజ్యఒడంబడికజరుపుకున్నాడు. అమెరికన్ ఆర్థిక సలహాదారులను దేశంనుండి బయటికిపంపించాడు. 'అమెరికావాణి'ప్రసారాలను బహిష్కరించి, అమెరికాలోని పర్షియన్ సైన్యోద్యోగులను దేశానికి రప్పించాడు.

జనరల్ రాజ్మారాహత్యవల్ల బ్రిటన్‌కు చేకూరే ప్రయోజనాలు కూడా ఏమీలేవు. ఆంగ్లో అమెరికన్ నూనె సంస్థను జాతీపరం చేయడాన్ని రాజ్మారా ప్రతిఘటించడమే దీనికి కారణం"

గుంటూరుజిల్లాబోర్డు అధ్యక్షుని ఎన్నికకు వాయిదా

కోర్టువారి తాత్కాలిక ఇంజంక్షన్ ఫలితము

గుంటూరు, మార్చి 19: నేడు ఈజిల్లాబోర్డు సభ్యులు తమ అధ్యక్షుని ఎన్నికకు గాను ఈరోజు సమావేశమవ్వడం హఠాత్సంఘటన జరిగినది. సి. పి. సి. 26 వ సెక్షనుక్రిందఉపాధ్యక్షుడు ఎన్నిక జరుపరాదనియు, శిరణు రామస్వామిచౌదరి, నల్లపాటి వెంకటేశ్వర్లు గార్లు పాలుపడియరాదనియు, అలపాటి వెంకట్రావుయ

'పెట్టుబడిదారుల ప్రతిఘటనే కాంగ్రెస్ తన జీవితపరమార్థంగా ఎంచుతున్నది'

శ్రీ టాండన్ ఉద్ఘాటన: కాన్పూరు సభలో కాంగ్రెస్ ప్రతికూల వర్గాల అల్లరి

కాన్పూర్, మార్చి 18: ఈ దేశ యిక్కడి రాష్ట్రపతి పురుషోత్తమదాస్ టాండన్ గారు తృతీయ నగర రాజకీయ సమావేశంలో ప్రారంభోపన్యాసం చేస్తుండగా, సభలో కాంగ్రెసు వ్యతిరేకులు కొందరు ఒకటిచేరి నానా గల్లంతు చెయ్యటం మొదలు పెట్టింది; రెండు గంటల ప్రయత్నంమీద టాండన్ గారు తమ ఉపన్యాసాన్ని ఎలాగో పూర్తికానిచ్చి మనిపించుకున్నారు.

కంట్రోల్సు గురించి ప్రస్తావిస్తూ మొదట ఈ కంట్రోల్సు విధించబడినప్పుడు ప్రభుత్వం సదుద్దేశ్యంతోనే వాటిని విధించిందనీ, కాని ఈ కంట్రోల్సు చివరికి అనుకున్నదానికి విపరీతంగా పర్యవసించి ప్రజల చిత్తస్థయిర్యాన్ని దెబ్బగొట్టడమే గాక అవినీతికూడా ప్రబలజేశాయని, ఈ కారణంవల్ల తాను కంట్రోల్సు ఎత్తివేయాలని కోరుతున్నానని టాండన్ గారు అన్నారు.

సోషలిస్టుపార్టీ పుట్టడానికి నాలుగేళ్ళ ముందు నుంచే తాను జమీందారీ నిధానాన్ని రద్దుచేయాలని ఆందోళన చేస్తూ వచ్చాననీ, కాంగ్రెసు మొదట్నుంచీ కూడా పెటుబడిదారులతో పోరాడడమే జీవితపరమార్థంగా పెట్టుకొని పనిచేస్తున్నదనీ, అదిలో పెట్టుబడి దారులలోకల్లా పెట్టుబడి దారులైన బ్రిటిషు సామ్రాజ్యవాదులను తిర్వాత సంస్థానాధిపతులను చివరికిపుడు జమీందార్లను కాంగ్రెసు నిర్మూలించిందంటే ఇందుకు వేరే నిదర్శనం అక్కర్లేదనీ టాండన్ గారు ఉద్ఘాటించారు. అంతట సభలు గల్లంతు బయలుదేరింది. అయితేమీరు మిల్లుఆవాసులు ఇచ్చిన డబ్బుఎందుకు పట్టారని సభలోంచి కేకలువినిపించాయి. ఎంత సర్దిచెప్పినా జనం అల్లరిమానలేదు. జీవితం పొదుగునా పాపకార్యాలుచేసి డబ్బు కూడబెట్టి చివరికి ఆ అక్రమధనంలో కొంత ఏ మతసంస్థకో లేక ఏ ప్రజాహిత సంస్థకో విరాళం ఇచ్చినంతమాత్రాన్న ఆచేసినపాపంపరిహారం అయిపోదనీ, కాంగ్రెసుకు ఎవ్వరూ పాపిష్టి సొమ్ము అంటగట్టకూడదనీ టాండన్ గారు హెచ్చరిక చేశారు. ఈనాడు కాంగ్రెసు వారిలో కాంగ్రెసువారికి వికమత్యంలేదు; ఒకరినొకరు నిందించుకోడంతోనే సరిపోతోంది, ఇట్లాచెయ్యడంవల్ల ఏ ఒక్కరూ పైకిరాకపోగా కాంగ్రెసు సంస్థ అపప్రధ పాలైపోతుంది; సంఘీభావమే బలం అనే సూత్రాన్ని కాంగ్రెసువాదులు విస్మరించకూడదు" అని టాండన్ గారు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రపతికి కాన్పూర్ మిల్లుభామందు లీవేళ 1 లక్ష రూ. విరాళం యిచ్చారు. కొందికీకులు వెయ్యిన్నొక్క రూపాయి, నగర కాంగ్రెసు కమిటీశాఖలు 1001 రూ. చొప్పూకరించాయి.

ప్రతిపక్షాలు సాగిస్తున్న ప్రచారాన్ని ఎదుర్కొనడానికి ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ సన్నాహాలు

కాన్పూరు, మార్చి 18: ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ సంఘపు కౌన్సిలు ఇవాళ ఇక్కడి సమావేశమై, ఆరాష్ట్రంలోని తూర్పు భాగమందలి పరిస్థితులను, ముఖ్యంగా కాంగ్రెస్ ప్రతికక్షులు సాగిస్తున్న ప్రచారాన్ని గురించిచూలోచన జరిపింది. పంట పంటపెక్కు రాజకీయసభలు జరపడంద్వారా ఆ ప్రాంతంలో తమ ప్రచారాన్ని మరింత ముమ్మరంగా సాగించడానికి నిశ్చయించింది.

రాష్ట్ర రాజకీయసభను బెనారస్ లోనూ, రాష్ట్ర కాంగ్రెస్ సంఘసమావేశాన్ని బలంద్ షాహర్ లోనూ ఏప్రిల్ నెలలో జరపనుగనని కూడా సదరు కౌన్సిలు నిశ్చయించింది.

కాంగ్రెసు ట్రిబ్యూనలులో వృత్తిత న్యాయవాదులైనట్టివారు హాజరుకావచ్చునా కూడదా అన్న విషయంకూడా సదరు కౌన్సిలులో చర్చింపబడింది. చాలామంది అభిప్రాయం ప్రతికూలంగానే కనబడింది.

అయినా, సవిస్తరమైన నియమనిబంధనలు యేర్పాటుచేయుటకై ఈ విషయాన్ని సదరు కౌన్సిలు రాష్ట్రట్రిబ్యూనలుకువదలిపెట్టింది.

మదరాసు ధరలు

మదరాసు, మార్చి 19,

బంగారు-వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరసు 1-కి ఎర్వడ్డులమ్మ పేట్టాక్కుతోపాటు రు. 78-2-0
పెట్టా బంగారు తులం 114-2-0
మూన బంగారు 113-0-0
పిమపెంది తులం 100-8 (రెడి) 195-8-0
వెండి తులం 1-8 1-15-6.

వేరుశనగ (531 పా 1-8 పెట్టుకోస్తా గిడ్డంగుల పెట్టిన - పేట్టాక్కుతో పాటు) కొత్తది
కోరమాండల్ రు. 216-0-0
పీనట్స్ రు. 217-0-0
వేరుశనగ మూన ఎక్సుపెలర్ బిలో 3%
యస్. యస్. ఎ. రు. 442. 444
పెంకాయ మూన (37½ పౌనులు గల దబ్బా) ఒకటికి
క్విలాన్ రు. 40-4-9

ఆముదం
500 పౌనులు గల బారువ ఒకటికి
"సరసారావుసీడ్" 580-0-0

పంచదార
"హవన్‌పూర్" (2 అందరు) రు. 98-13-2
"పారిస్" (2 అందరు) రు. 89-1-4

నోటీసు

పార్వతీపురం పంచాయితీబోర్డు శ్రీకాకుళంజిల్లా

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, తే 13-3-51 దిన ఆంధ్రపత్రికయందు ప్రచురింపబడిన టెండరు నోటీసులోని టెండర్లు అంగీకరించు తేదీ, తే 21-3-51 దినమునకి 21-3-51 కి, 5 గంటలకు పొడిగించబడినదనియు.

మా. లక్ష్మణరావు,
ఎక్జిక్యూటివ్ ఆఫీసరు.

కలకత్తానగరంలో వర్గవైషమ్య కల్లోలం

పోలీసుల లాఠీఛార్జి: బాష్పవాయుప్రయోగం

కలకత్తా, మార్చి 18 నేడు సాయంత్రం బుర్రాబజారు ప్రాంతంలో కోపోద్రిక్తులై, ఒకరిపై ఒకరు కలియబడి కుమ్ములాడుకొంటున్న ఒక మూకమీద పోలీసులు లాఠీఛార్జిచేసి, బాష్పవాయువు ప్రయోగించి చెదరగొట్టి వేశారు. పదకొండుమందిని, ఈ సందర్భంలో అరెస్టు చేశారు.

పత్యినారాయణజీ వార్షిక ఆరాధనల సందర్భంలో ఇవాళ మధ్యాహ్నం బుర్రాబజారు నుంచి ఒక వూరేగింపు బయలుదేరింది. అది అలాఅలా పోతూవుండగా, రెండువర్గాలవారికి మనస్తాపం ఏర్పడి, అది చివరకు పెద్ద రగడకిందమారి, లేనిపాని కల్లోలానికి కారణమైంది. ఆ ఊరేగింపు మరి కాస్సేపటిలో హౌరాలోని గమ్యస్థానం చేరుకోబోతుందనగా దారినపోయే ఎవరో ఒకతను మరెందుకు కాకపోయినా, ఆ ఊరేగింపులోని వేడుకలూని నోదాలు చూడడానికైఅందులో జొరబడబోయాడట. మత సంబంధమైన యీ ఉత్సవంలో మరొకరు చేరరాదని ఊరేగింపుదార్లలో కొందరు ఆక్షేపించారట. అది అలా అలా పెరిగి పెద్ద రగడ అయింది. ఒకరిమీద ఒకరు కలియబడ్డారా కాలా వచ్చింది. పోలీసులు వచ్చారు. మంచిమాటలతో వారు దారికిరాలేదు. గత్యంతరంలేక, లాఠీఛార్జిచేసి, మహాసెలరేగిపోయిన ఆకోపిష్ఠి మూకను చెదరగొట్టి వేశారు. ఈ అల్లరికి కారకులని తమకుతోచిన వారిని పదకొండు మందిని అరెస్టుచేశారు.

అరెస్టయినవారిని దరిమిలాను జామీను మీద వదలిపెట్టారు. కాని, ఆ వదలిపెట్టిన వారు, పోలీసుచర్యకు విరసనగా, బుర్రాబజారు పోలీసుఠాణాముందర సెలమీద తిష్ఠవేసి కూర్చున్నారు. మరికాస్సేపటికల్లా అక్కడొక పెద్ద గుంపుచేరిపోయింది. ఊరేగింపుదార్లలో కొందరు, కోపంకొద్దీ, నానా రభసచేస్తూ ఠాణామీదికి రాళ్ళూ రప్పలు విసిరారు. అంతతో పోలీసులు బయటికి వచ్చి, ఏడుతనిమలు బాష్పవాయువు గుండ్లు పేల్చి, ఆ గుంపును చెదరగొట్టారు.

ఇరుగుపొరుగు రాజ్యాల స్వాతంత్ర్య రక్షణ

భారతదేశ దృఢ సంకల్పం

రాక్సౌల్, మార్చి 18: తన ఇరుగుపొరుగు రాజ్యముల సర్వ స్వాతంత్ర్యమును రక్షింప భారతదేశము కంకణము కట్టుకొని యున్నదని నేపాలులనందలి భారత రాయబారి శ్రీ సి. పి. ఎన్. సిన్హాగారు బీర్గంజ్ బట్టల వర్తకులు తన గౌరవార్థము గావించిన సభలో ప్రసంగించుచు చెప్పిరి. నవ నేపాళ నిర్మాణములో నేపాలీలకు తోడ్పడవలెనని నేపాలులో నివసించుచున్న భారతీయులకు సిన్హాగారు సలహా యిచ్చిరి. నేపాలునందలి టరై జిల్లాలో రుండగములు జరుగుచున్నవని తెలియుటచేత పరిస్థితులను స్వయముగా పరిశీలించుటకు తాను వచ్చెనని సిన్హాగారు చెప్పిరి. త్వరలో నేపాలులో శాంతి నెలకొనునని ఆయన ఆశించెను.

జర్మనీలో భారత రాయబారవర్గ పునర్నిర్మాణం

న్యూఢిల్లీ, మార్చి 18: జర్మనీయందలి భారత రాయబారవర్గ పునర్నిర్మాణ పథకమును ఆర్థికస్థాయి సంఘమువారు నిన్నటి సభలో ఆమోదించిరి. ఇందుకుగాను వారు ఏక మొత్తంగా 1,05,000 రూపాయలు, వార్షికంగా ఖర్చుకుగాను 2,76,000 రూపాయలు మంజూరు చేసిరి. 1951 సం॥ జనవరి నుండి జర్మనీలో యుద్ధ పరిస్థితి అంతమగుటచేత ఆదేశమునందలి భారత రాయబారవర్గ పునర్నిర్మాణము అవసరమయ్యెను.

సంఘమువారు ఈక్రింది సూచనలను గూడ ఆమోదించిరి. (1) అసామా కొండజాతుల ప్రాంతములో సంచార ఆరోగ్య దళముల స్థాపన. (2) చైనాలో భారత ప్రచార పునరుద్ధరణం. దీనికి 88,000 రు. ఖర్చగును. భారత దేశమునకును చైనాకును రాయబార సంబంధములు ప్రారంభ మగుటచేత ఈ ప్రచారమును తిరిగి ప్రారంభించుట అవసరమని భావించుచున్నారు. (3) వైద్య పరిశోధన సంఘమునకు, ఢిల్లీ జిల్లాబోర్డుకు, ప్రజారోగ్యమునకు హెచ్చు గ్రాంట్లు.

ఆల్బేనియాలో ప్రమాద పరిస్థితి

కమ్యూనిస్టు ప్రభుత్వంపై కుట్ర

లండను, మార్చి 18: ఆల్బేనియాలోని కమ్యూనిస్టు ప్రభుత్వమును కూలద్రోయవలెనను సంకల్పముతో ఒక కుట్రచేయబడుచున్నదని తెలియవచ్చుటవల్ల ఆల్బేనియా ప్రభుత్వము తగిన కట్టుదిట్టములను చేయుటకై ప్రమాదకరమైన జరుగు పరిస్థితి దేశములో నిర్మితమవల్లుగా ఒక ప్రకటన చేసినదని లండను పత్రికలు ప్రకటించినదికాని, ఆ విషయమును గూర్చి బ్రిటిష్ ప్రభుత్వమువకు అధికారిత్మ వార్తలేమియు రా

ప్రభుత్వ వాణిజ్య స్కీములకు పెట్టుబడి ఖర్చుల పద్దు

అసెంబ్లీలో ఆహారమంత్రి ప్రతిపాదన

వంటలస్థితి వివరణ: ఆహారస్థితిపై తిరిగి సభ్యుల ప్రసంగాలు

మదరాసు, మార్చి 19: నేడు అసెంబ్లీ శ్రీ శివషణ్ముగంపిళ్లై అధ్యక్షతను సమావేశమైనప్పుడు ఆహారమంత్రి శ్రీ గోపాలస్వామి రెడ్డియారు "సర్కారు వాణిజ్య స్కీములకు పెట్టుబడి" ఖర్చుల నిమిత్తము రు 17,000 లు మంజూరు చేయవలెనని ప్రతిపాదించిరి.

ఆహారమంత్రి డిమాండును ప్రతిపాదించును ఇట్లు చెప్పిరి. ఇండియా ప్రభుత్వమువారికి ఈ ప్రభుత్వము తెలియజేసిన ఆహారలోటు సరియైనది కాదని కొందరు సభ్యులు విమర్శించిరి. కాని లోటు తేల్చుటలో తక్కువ అంచనా వేయలేదు. 30 లక్షల టన్నులు లోటు వుంటుందనే వాదము సరియైనది కాదు. పంటలుపోయిన జిల్లాలలో కూడ అక్కడక్కడ చెరువులు నూతులుక్రింద కొద్దో గొప్పో పండింది. పంటలు పూర్తిగ నష్టము కాలేదు. వానలు లేకపోవుటవలన 26 లక్షల యకరములు దెబ్బతినెను. అయినా ఏ పంటా పండలేదని గాదు. మెట్టపంటలుకూడ పూర్తిగ నెడిపోయినవనుటకు వీలులేదు. చెరువులక్రింద 20 లక్షల యకరముల సాగుయున్నది. కొంత పాడయిపోయినా అంతా పోదు. ఈ సంవత్సరము వుత్పత్తి మామూలుకన్న 13½ లక్షల టన్నులు తక్కువని అంచనా వేయబడెను. ఇంతకాలముగ అనుసరించు గుణకారముసే ఇప్పుడు కూడ అనుసరించియున్నాము. ప్రస్తుతము 12 ఔన్సుల లెక్కన అంచనాలు తీయూరు చేయుచున్నాము. 13½ లక్షల టన్నులు తక్కువని అంతా అడుగవలెననుట సబబు కాదు. ఇండియా ప్రభుత్వమువారి సప్లయి స్థితినిగూడ గమనించవలసియున్నది. తరుగుగు గోరంతలు కొండంతలుచేసి చెప్పుటవలన ఏమీ లాభములేదు. ఇండియా ప్రభుత్వము మన కోటాను 5 లక్షలకు పెంచి అందులో 2 లక్షల టన్నులు బియ్యము ఇచ్చెదమనిరి. శ్రీ మున్షీ మన కోరికను సానుభూతితో పరిశీలించుచున్నారు.

సేకరణ ఉద్యోగుల దౌర్జన్యము ఎక్కువ గయున్నదని ఆక్షేపణయున్నది. రైతులు సహకరించకపోవుటవలన వారి రోజులుకూడ బాగుండలేదు. వారిని తూలనాడుటయేగాక, తన్ని పంపిన కేసులుకూడ వున్నవి. సేకరణ ఉద్యోగి గ్రామమునకు రాగానే ఇళ్లు తాళములువేసి అభ్యంతరములు కలిగించుచున్నారు. అందువలన తాళములు పగులగొట్టవలసి వస్తున్నది. అయినా ఉద్యోగులకు ప్రజలతో వ్యవహరించు నప్పుడు మర్యాదగ ప్రవర్తించవలెనని హెచ్చరికలు ఇచ్చియున్నాము.

మామూలు పరిస్థితులు ఏర్పడువరకు తిరుగు ప్రాంతములు, మిగులు ప్రాంతములలో గల వ్యత్యాసములను తొలగించుటకు వీలులేదు. రేషనింగ్ రద్దుచేసినచోట్ల జనము రేషన్ దుకాణములనుండి బియ్యము తెచ్చుకొనుటకు అలవాటుపడినందున పాతపద్ధతి గురించే ఆలోచించుచున్నారు. సేకరణ విరమించినందున రేషన్ షాపులవలె రిలీఫ్ షాపులను పెట్టుట సాధ్యముకాదు. వుత్పత్తిదార్లుకూడ సహకరించి వారికిబోగా మిగిలిన ధాన్యములను వుత్పత్తిదార్లు కొనువారికి సహాయము చేయవలెనని విజ్ఞప్తిచేసిరి.

చెట్టినాడు రాజా ముత్తయ్య చెట్టిగారు కోతను ప్రతిపాదిస్తూ బర్మా, తాయిలాండు మున్నగు దేశాలనుండి ఆహార ధాన్యములను రప్పించుటకు కొనుటకు కేంద్ర ప్రభుత్వము ప్రయత్నము గానించునట్లు రాష్ట్ర ప్రభుత్వమువారును, పార్లమెంటులోని దాక్షిణాత్య సభ్యులను వొత్తిడి చేయవలెనని కోరిరి. మునగాల పట్టాభిరామారావుగారు ప్రభుత్వ ఆహార విధానమును గర్హించిరి.

చినకాజీరుగారు మంత్రులు ప్రజలను, పోషించవలెననియు, లేదా భగవంతుని శాపఫలితమును పొందకపూర్వం రాజీనామా నివ్వవలెననియు, లేదా మంత్రులంతా మున్షీగారి వద్ద ధరణాణా వేసి కూర్చోవలెననియు చెప్పిరి. మధురలో పెద్ద పెద్ద కుటుంబాల హిందువులు గూడా ముస్లింల ఇంట్లకు గంజికికూడా ముష్టికి బయలుదేరుచున్నారు. మంత్రుల చర్యలవల్ల ప్రజల మరణము వచ్చుటకుబదులు ప్రజలు ఆత్మహత్య చేసుకొనుట శాసనబద్ధము చేయవలెనని చినకాజీరుగారు హేళన చేసిరి.

పెండేకంటి వెంకటసుబ్బయ్యగారు కేంద్ర ప్రభుత్వంవారు గావించిన గందరగోళంవల్ల కొరత ఏర్పడినదనియు, 1951 నాటికిస్వయంపోషకత్వమనే పెరినినాదం పెట్టుకొనినచో ఈదుస్థితి ఉండెదనియు చెప్పిరి. గ్రామకరణములనుండి పెద్ద అధికారివరకు 'లేదు లేదు' అనే ఒక పాలికేక పెట్టుచుండును. పరిస్థితులు అనుకున్నంత ఘోరముగా లేవు. ఆహార శాఖోద్యోగులు గ్రామాలలో ప్రదర్శించే వైఖరి ఏమీ బాగుండలేదు. భాగ్యవంతులను వదలి పేదలను బాధింతురు. మంత్రిగారికి ఈ సందర్భమున అనేక తార్కాణములు చూపించితిమి. జొన్నలు పంటచేటోట స్వేచ్ఛా రవాణాకు అనుమతించవలెను. ఆహారఉత్పత్తి ఒక ప్రణాళికననుసరించి కృషిచేసిన మంచి ఫలితము ఉండగలదు. దేశానికి చెన్నెముక అయిన రైతుకు సర్వసహాయములు చేయవలెనని వెంకటసుబ్బయ్యగారు సూచించిరి. రాష్ట్రమంతటా కంట్రోల్లు తొలగించిన ప్రజలు సుఖముగా, తుష్టితో బ్రతుకగలరనిరి.

రఫీఉద్దీన్ అహ్మద్‌గారు యుద్ధకాలంలో అప్పయిజర్ల రాజ్యంవారు ఉన్న నిల్వల ఖాళీ చేసినా రనిరి. కేంద్రప్రభుత్వం గూడా అవ్యక్తంగా వ్యవహరించినా మద్రాసు ప్రభుత్వం దూరదృష్టితో వ్యవహరించినా ఆహారకొరత వచ్చెడిది గాదనిరి. ధాన్యసేకరణాధికారులు పేదవైతులనే ఎక్కువ బాధించుచున్నారనిరి. భాగ్యవంతులను ధాన్యసేకరణాధికారులు అడిగినప్పుడు వారు కొట్టిన సందర్భములు ఉన్నవి. పై అధికారులు పక్షపాతము చూపరాదు. గానివారు చూపుతున్నారు. నిర్బంధ రేషనింగు వల్ల ఏ ప్రయోజనం ఉండదనిరి.

కె. ఆర్. కరంతుగారు డా॥ కేవరా స్వయంపోషకమని ప్రకటించినందుకు తమ అసమ్మతిని తెలుపుచూ, ప్రభుత్వోద్యోగులు అంకెలు తయారుచేయుట తప్పుడుగా ఉన్నదనిరి. వెనకటికి మలబారు నంబూద్రీలగూర్చి ఒక కథ ఉన్నది. ఒక నదిదగ్గరకువెళ్లి ఒక చోట రెండు ఆడుగులు, మరోచోట 20అడుగులు నది లోతుఉన్నదని కనుక్కున్నాడు. ఇక దామాషా గట్టి, దాటుదామనుకొని గోవిందా' అని మునిగిపోయాడు. ప్రభుత్వోద్యోగుల లెఖ్ఖలు అట్లున్నవి (నవ్వు). ఒక సందర్భంలో తటస్థంగా ఉన్నందుకు శిక్షణ చర్య నోటీసు ఇచ్చినారు. తుదకు మేము హితవిచ్చిన మార్గానికే వారు రాక తప్పదు. మణుగు రు 40, రు 50 చొ॥న అమ్ముచున్నారు. 100 కి 50 మందికి భూమిలేదు. దండిగా ధాన్యము ఉంచుకున్న ఈ రైతులు మనుకోసేవారు శేరు, అర్ధ శేరు దొంగమార్కెటులో అమ్ముచున్నారు. ప్రజలు తిండిలేక కాళీఖాళ్లు చున్నారు. ఈ రాష్ట్రంలో ప్రభుత్వం అనేది ఒకటిలేదు. చాటుమాటుగా దొంగరవాణా జరుగుచున్నది. ప్రతిబౌన్సుబియ్యం మలబారుకు దొంగరవాణా అగుచున్నది. మూడు నెలలక్రితం కలెక్టరుకు వ్రాయగా ఆయన చిటికినవేలు ఎత్తిలేదు. సగం జిల్లా తిండిలేక అర్ధాకలితో కృంగిపోవుచున్నది. ఒక్కలారికి పయ్యిరూపాయలు దొంకొనుచున్నారు.

అందువల్ల ఈ రాష్ట్రంలో ప్రభుత్వం లేదు. ఈపద్ధతినవుంటేరాష్ట్రంలో అరాచకం నెలకొనగలదు. మీ పోలీసులు పట్నాల్లో వుంటారు. గ్రామాల్లో ఆకలితో కోపిల్లి అరాచకం తెస్తే మీరేమీ చేయలేరు. కొనడానికి తిండిదొరకదు. కొందామంటే ఆకాశమెత్తుధరలు పెరిగినవి. పోలీసులు, గుమాస్తాలు అత్యిప్పులై ఉన్నారు. ధరలు తగ్గించండి లేకపోతే. లేదా బయటనుపొండి. ఎవరిమీదనైనా కేసుపెడితే మద్రాసువచ్చి మంత్రులచేత ప్రాశెక్యూషనూ ఉపసంహరింప చేస్తారు. తగించిన కలెక్టరు ఎవడున్నాఉంటే ఆ జిల్లానుంచి 'ఎత్తే అగ్గే' చెబుతారు.

డా॥ రాజన్ గారు ఉపసంహరించ నిరాకరించిన ప్రాశెక్యూషన్ను ఈ ఆహారమంత్రి 24 గంటల్లో ఉపసంహరించుటకు ఉత్తర్వు చేసినాడు.

కోసల్రాం: ఇంకా చెప్పండినిదర్శనాలు.

కరంతుగారు: అడిగినవారు చెప్పేదాకా వినడానికి ఓర్పుఉంటే అనేక నిదర్శనాలు ఇవ్వగలము. ఓ మంచూరు గవర్నమెంటు వచ్చిన డా॥ ఆర్కాటులో వారంరోజుల్లో కలెక్టర్లు బదలాయించినారు. ప్రభుత్వంలోను, ఉద్యోగులలోను ప్రజలలోనూ నైతిక పతనం వచ్చినదనిరి.

9 ఔన్సులతో ప్రజలెంతకాలం బ్రతుకగలరో ఆ పైమాటకు తెలియవలసిన టేం అనినాగుర్జీన్ గారు చెప్పిరి. అంతటితో సభ వారు ఫలహారములకు తేచిరి.

అసెంబ్లీలో ప్రశ్నోత్తరములు

కాయకష్టం చేయువారికి రేషన్ పెంపకం

మదరాసు, మార్చి 19: కాయకష్టము చేయువారికి మామూలువారికంటే అదనముగ 7 ఔన్సులు ఇతరధాన్యములుఇస్తూ మొత్తము 16 ఔన్సులు ఇచ్చుచున్నారని ఆహార మంత్రి నేడు అసెంబ్లీలో తెలిపిరి.

శ్రీ వే॥ పిళ్లై: చేసేక్ విద్యాలయములకు నెందన చాత్రాలయములకు కాయకష్టము చేయువారికిచ్చే ప్రమాణములో రేషన్లుఇచ్చెదరా?

శ్రీ గోపాల విక్టోరియా: వీలుపడదు. చేసేక్ విద్యాలయములు కాయకష్టముచేసేవారి తరగతి క్రిందికి రావు.

శ్రీ రా॥ మొదలియార్: నేతివారు ఇత్తడి రాగిపని చేయువారు కాయకష్టముచేసే తరగతి క్రిందికివచ్చెదరా?

శ్రీ విక్టోరియా: అవును.

శ్రీ నెట్టినాడ్: బట్టలమిల్లు కార్మికులను కాయకష్టముచేసేవారి క్రింద లెక్క వేసినారా?

శ్రీ విక్టోరియా: మిల్లులో పనిచేయువారిని చేర్చిరి.

శ్రీ దినుమర్తి: చేసేక్ స్కూళ్లలో శిక్షణ కాయకష్టముతో కూడినందున రేషను ప్రమాణమును పెంచుట యుక్తముగదా.

శ్రీ విక్టోరియా: వీలుపడదు.

శ్రీ గోపాలస్వామి: కాయకష్టము చేయు వ్యక్తికే ఇచ్చెదరా కుటుంబమునకు కూడ 16 ఔన్సులు ఇచ్చెదరా?

శ్రీ విక్టోరియా: వాస్తవముగ శ్రమచేయువారికి మాత్రమే ఇచ్చెదరు.

మరో అనుబంధ ప్రశ్నకు సమాధానము ఇచ్చుచు ఎవరినైనా కాయకష్టము చేయువారి జాబితాలో చేర్చుటకు ఇండియా ప్రభుత్వము వారి అనుమతి కావలెనని ఆహార మంత్రి తెలిపిరి.

శ్రీ కల్లూరి సుబ్బారావు: ప్రాజక్టు ఏరియాలో పని చేయు కార్మికులకు కాయకష్టము చేయువారి కిచ్చే రేషన్లు ఇచ్చెదరా?

శ్రీ విక్టోరియా: ఇచ్చెదరు.

శ్రీ కందస్వామి పిళ్ళై: జాలర్లు కాయకష్టము చేసే వారేనా?

శ్రీ విక్టోరియా సముద్రము మీదకి వెళ్ళేవారిది కాయకష్టమే.

జనాబ్ మజీద్: ఇది ఒకరొకరి మధ్య తేడా చూపించుట అవదా?

హైకోర్టుకు వెళ్ళండని ఒకరిద్దరు సభ్యులు అరచిరి.

శ్రీ లక్ష్మీ శంకరయ్యర్: శాసన సభ్యులు తప్ప అంతా కాయకష్టము చేసేవారేగదా?

(నవ్వులు)

శ్రీ కళావెంకట్రావుగారు

మదరాసు, మార్చి 19: శ్రీకళావెంకట్రావుగారు కాంగ్రెసు కార్యదర్శి 21 తే. రాత్రి ఢిల్లీలో బయలుదేరి 22 ఉ. మదరాసు వస్తారు.

కొరియా యుద్ధ విరమణ సమస్య

పశ్చిమరాజ్య ప్రతినిధులతో ట్రిగ్వీలీ సమాలోచనలు

లేక్ సక్సెస్, మార్చి 18: కొరియాలో యుద్ధవిరమణ విషయమై పశ్చిమరాజ్యాల ప్రతినిధుల అభిప్రాయములను అడిగి తెలిసికొనుటకై ఐక్యరాజ్య సమితి తాలూకు ప్రధాన కార్యదర్శి ట్రిగ్వీలీ వారితో సంభాషణలు జరుపుచున్నారు. ఈ సంప్రతింపుల సందర్భములో యీ సమస్యతో ముడిపెట్టి యితర దూరప్రాచ్య సమస్యలను గూర్చి మాట్లాడుట లేదు. కొరియా యుద్ధంలో చైనా కమ్యూనిస్టులు అనవసరంగా జోక్యం కల్పించుకొని గత 5 మాసములనుండియు పోరాడి చాలా నష్టపడి అపజయమును పొందితమ ప్రతిష్ఠను గోల్పోయినారు గనుక, యిప్పుడు వారు సమాధానమునకు రాగలరనే ఊహతో ట్రిగ్వీలీగారు యీ సమాలోచనలను జరుపుచున్నారు.

ఐక్యరాజ్యసమితిలో కమ్యూనిస్టుచైనాకు సభ్యత్వమునొంగవలెననియు, ఫార్మోజాదీవి వద్ద ఉంచబడిన అమెరికా తాలూకు ఏడవ నౌకాదళమును అచటినుండి అమెరికాప్రభుత్వము తొలగించవలెననియు కొరియాసమస్యతోబాటు యితర దూరప్రాచ్యసమస్యలను కూడా చర్చించుటకై 7 రాజ్యాల ప్రతినిధులుగల సభను జరుపవలెననియు కమ్యూనిస్టుచైనా ప్రభుత్వము కోరెను. ఆ షరతులకు అంగీకరించిన యెడలనే కొరియాలో యుద్ధవిరమణవిషయమై ఆలోచింప వీలగునని కమ్యూనిస్టుచైనా ప్రభుత్వము యిదివరలో తెలియజేసెను. అమెరికా, ఇంగ్లండు ఫ్రాన్సు ప్రతినిధులతోను, సమితి సామరస్య కమిటీలోని ముగ్గురు సభ్యులతోను ట్రిగ్వీలీ మాట్లాడెను.

జపాన్ సంధిపత్రం: బ్రిటిష్ ముసాయిదా

లండను, మార్చి 18: జపానుతో వ్రాసికొనబడవలసిన సంధిపత్రములోని షరతులు ఏ రీతిగా ఉండవలెనో సూచించుచు బ్రిటిష్ ప్రభుత్వమొక ముసాయిదాను తయారు చేసింది. ఈ ముసాయిదాను మార్చి 1 తేదీని అమెరికా ప్రభుత్వమునకు పంపడమైనది. ఈ సూచనలు ఒక లేఖవ్రాసిన విధముగా పంపియుండలేదు. అమెరికా ప్రభుత్వము యీ ముసాయిదా విషయమై తన అభిప్రాయములనింకను బ్రిటనుకు తెలియజేయలేదు. ఈ ముసాయిదా విషయములో అమెరికా యున్నూ బ్రిటనున్నూ ఏకాభిప్రాయమునకు రాగలవని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ అధికారులు భావించుచున్నారు.

మలాన్‌కు మద్దతు

కేప్‌టౌన్, మార్చి 18: 'బ్రిటిష్ నిరంకుశవాదులతో' నిమిత్తంలేకుండా మధ్యఆఫ్రికా తన వ్యవహారాలను తాను చూచుకోగలదని ఉత్తర రొడీషియా శాసనసభలో అవధికారసభ్యునుగా పనిచేస్తున్న రాయ్‌పలెన్‌స్కీ నేడు ఒక వ్యాసం వ్రాసారు.

ఈ వ్యాసాన్ని ఖైబర్ అనే పత్రిక ప్రకటించింది. ఇది ఆఫ్రికన్‌పార్టీ పత్రిక. మలాన్ ప్రభుత్వానికి అనుకూలంగా వ్రాస్తుంది.

ఈ వ్యాసంలో యీ వ్యక్తి మలాన్‌జాతి విభేదశాసనాన్ని ఒక విధంగా మెచ్చుకొంటూ, అది సిసిలీరోడ్ చెప్పినట్లు నాగరకులు కందరికి సమానహక్కులు అన్న సిద్ధాంతాన్ని అనుసరించి వుండాలని,, ఈ సూత్రాన్ని బట్టి ఆలోచిస్తే, శ్వేతజాతులవారి శ్రేష్ఠత్వం వ్యక్తం అవుతుందని వ్రాసారు.

ఉపాధ్యాయుల జీతాలు పెరగడం అవసరం

మౌలంకర్ ఉద్బోధ

న్యూఢిల్లీ, మార్చి 18: కేంద్ర శాసనసభ స్పీకరు శ్రీ జి. మావ్‌లంకర్ గారు ఈ వేళ యిక్కడి ఢిల్లీ రాష్ట్ర అధ్యాపకుల సమావేశంలో ప్రసంగిస్తూ, దేశంలో ఆహార సమస్య తర్వాత ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వతగింది విద్యేనని, మన విద్యావిధానం లోపభూయిష్ఠంగా ఉండడానికి విద్యఅంటే ఏమిటో ఆ విషయమై మనకు విస్పష్టమైన అభిప్రాయాలు లేకపోవడమే కారణం అనీ, అన్నారు. ఫలానాచోట ఎన్ని కాలేజీలు ఎన్ని స్కూళ్లు వున్నాయి అనేది విద్యకు ప్రమాణం కాదు. అసలు విద్యఅంటే ఫలితమైన అర్థం జీవితాన్ని చక్కదిద్దుకోడానికి వుపయోగించే శిక్షణ అని. స్వాతంత్ర్యమితులై మానవజాతిని సేవించడమే విద్యయొక్క పరమావధి." ఉపాధ్యాయుల జీతాలగురించి ప్రస్తావిస్తూ, ప్రస్తుతం వీరికి లభిస్తున్న జీతాలు చాలీచాలకుండా వున్నాయనీ, ప్రభుత్వం విద్యాభివృద్ధికింద ఇంకా ఎక్కువ డబ్బు సమకూర్చాలనీ అయన కోరారు.

విద్యాశాఖ కార్యదర్శి డా॥ తారాచంద్ గారు మాట్లాడుతూ, ప్రాథమికోపాధ్యాయులకు చప్రాసీలకంటే తక్కువ జీతాలు ఇస్తున్న దేశం ప్రపంచం మొత్తంమీద భారతదేశం తప్ప మరొకటి కన్పించదనీ, దేశ సౌభాగ్యం వృద్ధికావాలంటే ముందు ఉపాధ్యాయులను వృద్ధిలోకి తేవాలనీ, ఎందుచేతంటే రాబోయే తరానికి శిక్షణయిచ్చి వారిని అభివృద్ధిలోకి తీసుకురావలసింది ఉపాధ్యాయులే గనక అనీ అన్నారు.

పెకింగుకు టిబెటు రాయబారవర్గము

కాలింపాంగ్, మార్చి 18: పెకింగుకు టిబెటన్ రాయబార సంయుక్త నాయకులను టిబెటు సర్వసేనాధిపతి కున్‌సాంగ్‌చ్సీ, మరికొంత ఉన్నత టిబెట్ అధికారి టింగ్ కెంపోలాంటి గారలు యాటంగ్ నుండి యిన్నటికి వచ్చిరి. దలైలామా బాలమరది యాబ్వీనేగారు ఈయిద్దరితో కలసివచ్చిరి. ఇద్దరు కొన్నాళ్లుండి టిబెటు రాయబార వర్గ సంయుక్తన

కాల్గేట్
టూత్ పౌడరు



దీనితో దంతములు మెరియుచు మిక్కిలి పరిశుభ్రముగా యుండును.

మదరాసు రేసులు 1950 - 51

మార్చి మీటింగు

25-3-51 ఆదివారము

"కన్నప్పా" కప్

ప్రకటన

క్రైకలూరు పంచాయితిబోర్డు వారికి చెందిన సంతలలోని ఫీజులను వసూలు చేసుటకే లీజు హక్కులు 1951-'52 సం॥కు 1-8-1951 వ తేదీ శుక్రవారం 2 ఘంటలకు పంచాయితిబోర్డు ఆఫీసువద్ద బహిరంగ వేలంలో అమ్మబడును. వేలం షరతులు వివరములు పంచాయితిబోర్డు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

వెంపటి వెంకటేశ్వరరావు,
ప్రత్యేక డెంటు.
పంచాయితిబోర్డు, కైకలూరు, 15-8-51.

ప్రకటన

ఇందుమూలముగా తెలియపరచునదేమనగా S. R. B. V. నరసింహారావు బహద్దూర్ గారి 1941 మోడల్ 30 H. P. గల సూపర్ డీలక్స్ ఫోర్డు సెలూన్ కారు 1-4-1951 తేదీని ఏలూరు రామచంద్రరావు పేటలో సుబ్బమ్మ హైస్కూలువీధిలో గల వారి Rest House వద్ద బహిరంగముగా పుద యం 8 గంటలు అగాయతు సాయంకాలము 6 గంటలవరకు విక్రయముకు వేలం వేయించ బడును. గాన కొనవలసినవారు వచ్చి పాడు కొనుటకు యిందుమూలముగా తెలియపరచడ మైనది. యిందునుగురించి తదితరిక్లు ఏమైనా కావలసియున్న యడల సంగిడిగూడెం ఏలూరులోనూ కారు అడ్రసుకు కరస్పాండెన్సు చేయవచ్చును. తృప్తికరమైన పాటవస్తే సేల్ మంజూరు చేయబడును. పాట కొట్టివేసిన యడల అతిత్వరగా డబ్బు యావత్తు యిచ్చి కారు Delivery తీసుకొనవలెను.

S R B.V. నరసింహారావుబహద్దూర్,
8—8—1951.

మద్రాసు గవర్నమెంటు ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు

టెండరు నోటీసు

దిగువ పనులకు అనగా:

(a) నంద్యాల సబ్ స్టేషన్‌వద్ద సిబ్బంది నివాస గృహములు నిర్మించుటకు

(b) తాడిపత్రి సబ్ స్టేషన్‌వద్ద సిబ్బంది నివాస గృహములు నిర్మించుటకు

సీలువేసిన టెండర్లు, టెండరుదారుని పేరు విజయవాడలో ట్రాన్సమిషన్ లైన్ కన్‌స్ట్రక్షన్ (నార్తు) సర్కిల్, సూపరింటెండింగ్ యింజనీరుగారిచే వారి ఆఫీసులో 1951 వ సం॥ మార్చి 30-వ తేది సాయంత్రము 3 గంటలవరకు తీసుకొనబడును. సదరు టెండర్ల మీద దిగువ విధముగా సూపర్‌స్క్రయిబ్ చేయవలెను.

(a) "నంద్యాల ఎలెక్ట్రిఫికేషన్ స్కీము- నంద్యాల సబ్ స్టేషన్ - సిబ్బంది నివాస గృహముల నిర్మాణము - స్పెసిఫికేషన్ నం. 464"

(b) "తాడిపత్రి ఎలెక్ట్రిఫికేషన్ స్కీము- తాడిపత్రి సబ్ స్టేషను - సిబ్బంది నివాస గృహముల నిర్మాణము - స్పెసిఫికేషన్ నం. 465"

2 స్పెసిఫికేషన్ నం. 464 & 465 కాపీలు, ప్లానులు, షెడ్యూల్సు వగైరాలతో సహా, స్పెసిఫికేషన్ నం. 464 కు అమ్మకము సొమ్ము రు 11-0-9 లకు (ఈ సొమ్ము వాపసు చేయబడదు) చలానా జతపరిచి దరఖాస్తుమీద విజయవాడలోని ట్రాన్సమిషన్ లైన్ కన్‌స్ట్రక్షన్ (నార్తు) సూపరింటెండింగు యింజనీరుగారి నుండియు, స్పెసిఫికేషన్ నం. 465 కు అమ్మకము పన్నుతోసహా రు 10-12-9 లకు (ఈసొమ్ము వాపసు చేయబడదు) చలానా జతపరిచి దరఖాస్తుమీద బళ్లారి, సీజెడ్ డిస్ట్రిక్టు స్కీం ఎగ్జిక్యూటివ్ యింజనీరుగారినుండియు పొందవచ్చును. సదరు సొమ్ము ఏ గవర్నమెంటు ట్రెజరీలోగాని, రిజర్వు బ్యాంకు ఆఫ్ యిండియా తాలూకు యే బ్రాంచిలోగాని దిగువ అకౌంటు హెడ్డుక్రింద చెల్లించవలెను. "P W. Remittances III other Remittances, Receipts on account of SE/TLC/ (North), Vijayawada. Miscellaneous - state - Madras sa) of Specification 464 and 465 Separately."

ఎల్. ఏకాంబరం,
సూపరింటెండింగ్ యింజనీర్
టి. ఎల్. సి. (నార్తు). విజయవాడ.

తూర్పు మధ్యధరా ప్రాంతంలో యుద్ధతంత్రం

బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ ప్రకటన

లండను, మార్చి 18: నేడు బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ తాలూకు రాజకీయ వ్యవహారకమిటీ యీ క్రిందిరీతిగా ఒక ప్రకటన చేసెను. ఇటీవల లండనులో యుగోస్లావియా ప్రభుత్వ ప్రతినిధులతోను, ఇటాలియను ప్రభుత్వ ప్రతినిధులతోను, బ్రిటిష్ గవర్నమెంటు సంభాషణలు సంప్రతింపులు జరిపినది. ఇవన్నియు తూర్పు మధ్యధరా సముద్ర ప్రాంతమునందు వేయబడుచున్న యుద్ధ ప్రేరేపక తంత్రములై యున్నవి.

అమెరికా ప్రభుత్వము బ్రిటిష్ ప్రభుత్వము గ్రీకు ఫాసిస్టు ప్రభుత్వముతో యుగోస్లావియా ప్రధానియగు మార్షలు టిటోతోను కలిసి బాల్కన్ రాజ్యములందు కొరియా యుద్ధరంగమువలె మరొక యుద్ధరంగమును కల్పింప జూచుచున్నారు. గ్రీసులో సైనిక సన్నాహములు అతి చురుకుగా జరుగుచున్నవి. అంతకంటె ఎక్కువ వేగంగా సైనిక సన్నాహములు యుగోస్లావియాలో జరుగుచున్నది. యుగోస్లావియాలో మార్షలు టిటో అధికారము అంతకంతకు ఇంగ్లాండు అమెరికాల యుద్ధ తంత్రాంగములో లీనమగుచున్నది. బాల్కను రాజ్యాలలో గ్రీసున్నూ యుగోస్లావియాయున్ను కలిసి ఒక దండయాత్రను సాగించేటట్లుగా ఉన్నాయి.

నేపాల్ కాంగ్రెసు లక్ష్యం పూర్తిగా సిద్ధించలేదు

బి. పి. కొయిరాలా ప్రకటన

రాక్సుల్, మార్చి 17: నేపాల్‌లో రాణాల ఆధిపత్యాన్ని నేపాలీ కాంగ్రెస్ కూలద్రోసి వేసిందని ఆ రాజ్యం హోంమంత్రి శ్రీ బిశ్వేశ్వరప్రసాద్ కొయిరాలా ఉద్ఘాటించారు.

నేపాలీకాంగ్రెస్ పని ఇంతటితో తీరిపోలేదని, దాని లక్ష్యాలను చేరడానికి ఇంకా చాలా జరపవలసి వున్నదని ఆయన అన్నారు. నేపాలీకాంగ్రెస్ అధికారాన్ని హస్తగతం చేసుకోడానికి తాపత్రయం పడటంలేదు. నేపాల్‌లో నెలకొనివున్న నిరంకుశ పాలనాన్ని ప్రజాస్వామ్య పాలనగా మార్చడానికి కృషి చేస్తున్నది. ఇందుకుగాను ప్రస్తుతం అమలులో వున్న పరిపాలనా విధానాన్నంతా సంస్కరించుకురావాలి. అయితే ఇది రాజ్యాంగపరిషత్తును ఏర్పాటుచేసిన తరువాతనే సాధ్యం అవుతుంది. దాన్ని త్వరగా ఏర్పాటు చేయాలంటే ముందు దేశంలో శాంతి విధిగా ఏర్పడాలి. కాబట్టి ప్రజలు శాంతిభద్రతలను కాపాడటంలో ప్రభుత్వానికి తోడుపడాలి. అని ఆయన విజ్ఞప్తి చేశారు.

నేపాల్ ఆర్థికమంత్రి శ్రీ సువర్ణ షంషేర్ జంగ్ బహదూర్ రాణా మాట్లాడుతూ, ప్రభుత్వాదాయంలో ప్రతి పైసాగూడా ప్రజల మేలుకోసమే వినియోగ పడగలట్లు చూడగలనని హామీ ఇచ్చారు.

ఈబహిరంగసభ భీర్‌గంజ్ లో నిన్న సాయంత్రం జరిగింది. చాలామంది ప్రజలు దీనికి హాజరైనారు.

మద్రాసుకు 5 వేల టన్నుల ధాన్యం

ఢిల్లీ, మార్చి 18: మార్చి 7 తేదీతో అంతమైన వారానికి ఇండియా ప్రభుత్వ ఆహార శాఖవారు ధాన్యం లోటు రాష్ట్రాలకు అందు ముఖ్యంగా యీక్రింది రాష్ట్రాలకు యీక్రింది రీతిగా ధాన్యమును రవాణా చేసినరని అధికారరీత్యా ప్రకటింప బడినది. మద్రాసుకు 5 వేల టన్నులు, ఉత్తరప్రదేశకు 4,950 టన్నులు, ప. బెంగాలుకు 7,500 టన్నులు తిరువాన్కూరు కొచ్చినకు 9,050 టన్నులు బీహారుకు 14,100 టన్నులు.

పంజాబులో మిడుతలదండు

మోగా (పంజాబు), మార్చి 18: పంజాబులో మోగా, ఫరీదుసింగ్ వాలా ప్రాంతాలలో మిడుతల దండుల దాడులు ఎక్కువగా వుంది.

ఈ పరిస్థితి నుంచి ఆ ప్రాంతాన్ని కాపాడడానికి డిప్యూటీ కమిషనర్‌కు, పోలీసు సూపరింటెండెంటుకు ఉత్తరువుల జారీ అయినవి.

అనుమతి లేక నూలుజేళ్లు రవాణాచేయుటకు ప్రయత్నం

కొయ్మూర్, మార్చి 18: 20 వేల రూపాయల ఖరీదుచేసే నూలు చేళ్లు 21 ని రాష్ట్రం బయటికి పంపటానికి ప్రయత్నించినందుకు స్థానిక వస్త్రవ్యాపారి గుమాస్తా ఒకరు నేడు అరెస్టు అయినారు.

ఆహార కంట్రోలు నియమాలకు విరుద్ధంగా ఆహార ధాన్యాల రవాణాకు ప్రయత్నించినందుకు 6 గురు వ్యాపారస్తులు, ఇద్దరు రైల్వే కూలీలు అరెస్టు చేయబడ్డారు.

యూరపు సంఘ సలహా సభ సమావేశం

పారిస్, మార్చి 17: స్ట్రాస్ బర్గులోని యూరపు సంఘ సలహా శాసనసభ సమావేశాలలో పాల్గొనే నిమిత్తం సభ్యదేశాల పరిపాలనక్రింద విదేశాలలో ఉన్న ప్రాంతాలనుండి పరిశీలకులను ఆహ్వానించడానికి ఈ సంఘానికి చెందిన మంత్రివర్గం నేడునిశ్చయించింది.

ఈ నిర్ణయాన్ని సంయుక్త స్థాయిసంఘానికి నివేదించడానికికూడా మంత్రివర్గం నిశ్చయించింది.

వస్తువులు పోయినవి

ఈ నెల 17వ తేది నా లెక్కపుస్తకములు సంచిలో పెట్టి ఒంగోలునుండి నెల్లూరుకు వచ్చు బస్సు M.D.L 806 నెంబరుగల బస్సులో పెట్టి కాఫీ తాగుటకు వెళ్లి వచ్చునంతలో బస్సు వెళ్లిపోయినది. ఆ పుస్తకముల ఆచూకీ తెల్పినవారికి తగినబహుమతి ఇచ్చెదను

మోదడుగు వెంకటసూర్యనారాయణ,
కందుకూరు, నెల్లూరుజిల్లా.

వేంకటేశ్వర స్వామి సుప్రభాతం పోటీ

రెవెన్యూమంత్రి సీతారాములరెడ్డిగారి ప్రసంగం

తిరుపతి, మార్చి 18: శ్రీ వేంకటేశ్వర ప్రాచ్యభాషా కళాశాల యాజమాన్యమున ఈ ఉదయం జరిగిన సుప్రభాతం పోటీకి, మద్రాసు రెవిన్యూమంత్రి గౌ॥ పొన్. సీతారామరెడ్డిగారు అధ్యక్షతవహించిరి. పదే పదే భక్తులను, అయస్కాంతమువలె, ఆకర్షించి, తనవద్దకు రప్పించుకొనుటలో, శ్రీ వేంకటేశ్వరస్వామి మహత్తు వర్ణించుట కలవిగానిది అని రెడ్డిగారనిరి. ఈ పోటీలో పాల్గొనిన బాలబాలికలకడు సమర్థతచూపుటే గాక' విశేషమైన భక్తి ప్రపత్తులు ప్రదర్శించిరని చెప్పిరి. మతమును, సంస్కృతిని పునరుద్ధరించుటకై యీ విధమైన పోటీయే కాకుండా యీ పోటీలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడైన శ్రీ. వేంకటస్వామిగారిప్రాజ్ఞతకు, దూరదృష్టికి నిదర్శనమనిరి. తిరుపతి దేవస్థానం సాధించిన పనిని ప్రశంచుచూ తదితర మతసంస్థలుకూడా యీ దేవస్థానమును అనుకరించగలవని ఆశించుచున్నారనిరి. ఈ బాలబాలికలు యీ ప్రార్థనాగీతములను భక్తిభావ సంభరితములుచేసి భావితరాలవారికి ప్రార్థనాగీతముల ప్రాశస్త్యమును పాదుకొల్పదరని నా నమ్మకము. భగవద్భక్తి భగవత్ప్రార్థన జన సామాన్యంలో ప్రచారం చేయుటకు కాయకష్టులు కృషి చేయవలెనని సభికులకు మంత్రిగారు విజ్ఞప్తిచేసిరి. సుప్రభాతగీతములు వేంకటేశ్వరస్వామి యితర ప్రార్థనాగీతములతోపాటు పఠించుటమంచిదని రెడ్డిగారు సూచించిరి.

మద్రాసు ప్రధానన్యాయమూర్తి పి. రాజమన్నారు, స్థానిక సంస్థలశాఖామంత్రి గౌ॥ కల్లూరు చంద్రమౌళి లెజిస్లేటివ్ కౌన్సిల్, ఉపాధ్యక్షుడు శ్రీ. వెంకటస్వామినాయుడు గారిలు సుప్రభాతంపోటీకి న్యాయమూర్తులుగా వుండిరి. పరవస్తు రామానుజాచారిగారు సభికులకు స్వాగతం చెబుతూ, సుప్రభాతగీతములు సంస్కృతభాషలోని భక్తిరస ప్రధానములైన చక్కనివిగీతములు. ఈ గీతములను ప్రతిఉదయము, వెంకటేశ్వరస్వామి సమక్షమున పాడువారికి, విశ్వమయమయిన మహాశక్తి సుందరమయిన శ్రీనివాసమూర్తి రూపంలో, ఇక్కడనున్నట్లని త్యమూ జ్ఞప్తికివచ్చుటేగాదు, రోజువారీ బాధ్యతలను నిర్వహించుటకు తగినశక్తిగూడ వారికి గలుగును. శ్రీ వేంకటేశ్వరస్వామియే అదిశేషుడనియెరుగుట, మానవుడు సైతికంగా ఆధ్యాత్మికంగా ఉన్నతస్థాయికందుకోగలుగును." అని తమ నివేదికలో తెలిపిరి. ఈ సుప్రభాతంపోటీ, విద్యార్థులకు లాభదాయకమాత్రమేగాదు. అసలైన భగవత్సేవ అనిఅనిరి.

ఈ పోటీలో, దేవస్థానం విద్యాసంస్థల తాలూకు 108 మంది విద్యార్థులు సంతృప్తికరంగా గీతములను పాడిరి. ఇవాళ జరిగిన తుది పోటీలో, కె. రామస్వామి అనునతనికి ప్రథమ బహుమానంగా బంగారు పతకము లభించినది. రెండవ బహుమానం వెంకటశివయ్య చి॥ సరస్వతి, మీనాక్షికి లభించినవి. తాతాచారిగారు, వందనములను సమర్పించుచూ సంస్కృతమున ప్రసంగించిరి.

అఖిలాంధ్ర సంగీత సభ

మారిన నరసన్నగారి సూచనలు

రాజమహేంద్రవరము, మార్చి 18: ఆంధ్ర గాన కళాపరిషత్తు వారు ఏర్పాటుచేసిన అఖిలాంధ్ర సంగీత మహాజన సభను ప్రారంభించవచ్చిన మంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారికి, ఆహ్వానసంఘము తరఫున తూ. గోదావరి జిల్లా బోర్డు అధ్యక్షుడు మారిన నరసన్నగారు స్వాగత పత్రము సమర్పించిరి.

చెన్నరాష్ట్ర ప్రభుత్వ సహాయముతో కేంద్ర ప్రభుత్వము కర్ణాటక సంగీతాభివృద్ధికి పూనుకొన్నందుకు ఆహ్వాన సంఘాధ్యక్షుడు వారిని అభినందించిరి. ఆంధ్ర ప్రాంతములోగల వివిధ సంగీతసంస్థల తోడ్పాటు కలిగిన తమ ఆంధ్రగాన కళాపరిషత్తుకు కార్యక్రమ నిర్ణయాదికములలో ప్రాతినిధ్యమీయనగునని వేడిరి. నాటకములపై వినోదపుపన్ను రద్దుచేయించిన ఆర్థిక మంత్రిగారి కళాభిరుచిని కొనియాడి, నాటకములకంటెను హెచ్చుగా ప్రోత్సాహము పొందవలసిన గానకచ్చేరీలకుకూడా యిట్టి అవకాశమును కల్పించమని కోరిరి. తమపరిషత్తు గతి మూడేండ్లుగా సాగించిన కృషిని, తమకు గల గ్రంథాలయమును గూర్చి ప్రసంగించిరి. విస్సా అప్పారావుగారి కృషి ఫలితముగా ప్రచురితమైన 'త్యాగయ్య పదములు' 'త్యాగరాజ కీర్తనలు' తదితర తమ ప్రచురణలను గూర్చి తెలిపిరి.

నాటకములపై వినోదపుపన్ను రద్దుకు తెనాలినటసోదరుల హర్షము

తెనాలి, మార్చి 16: లలిత కళాభిమానులైన ఆర్థికమంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారు తమ కృషిఫలితముగా నాటక ప్రదర్శనములపై వినోదపుపన్ను రద్దు చేయించినందుకు స్థానికనటసోదరుల తరఫున పులిపాటి వెంకటేశ్వర్లుగారు అభినందించిరి. నాటక శాలల నిర్మాణములో కూడా తగు ప్రోత్సాహం చేర్పడునట్లు చేయమని మంత్రిగారిని కోరిరి.

గుంటూరుజిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం

ఒంగోలు, మార్చి 11: గుంటూరుసీమ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల ప్రథమ సమావేశము చినగంజాములోర్డు పాఠశాలలో శ్రీ వల్లూరు సుబ్బారావుగారి అధ్యక్షతన జరిగినది. వల్లూరు సుబ్బారావుగారు (అధ్యక్షులు), యన్. జనార్దనరావుగారు (ఉపాధ్యక్షులు), టి. రామమూర్తిగారు (కార్యదర్శి). పి. జయపాలు, ఏ. ఆంజనేయులు (సహాయకార్యదర్శి), యల్. యల్. నరసింహారావుగారు (కోశాధికారి) మరి 4 గురు సభ్యులతో కార్యవర్గము ఎన్నుకోబడినది.

ఇండియా ఈజిప్టు వాణిజ్య ఒప్పందం

ఏడాదిపాటు అమలు

న్యూఢిల్లీ, మార్చి 18: ఇండియా, ఈజిప్టులు మధ్య కొత్తవర్తక ఒప్పందం ఒకటి కుదిరినట్లు భారత వాణిజ్యశాఖవారు నేడు ప్రకటించారు.

ఈసమాధానంమీద నిన్న సంతకాలు జరిగాయి. ఇది 1951 మార్చి ఒకటినుంచి 1952 ఫిబ్రవరి 28 దాక అమలులో వుంటుంది.

ఈజిప్టు ఈ ఒప్పందాన్ని అనుసరించి ఇండియాకు ముడిప్రత్తి, నూలు, జిప్సం, ఫ్లాక్సు ఎగుమతి చేస్తుంది. ఇండియా ఈజిప్టుకు పుగాకు, తేయాకు, నూనెలు, నూనెగింజలు, పస్త్రాలు, ఇనుము, ఉక్కు సామానులు, ఎలక్ట్రికల్ సామానులు, ఎగుమతి చేస్తుంది.

ఇండియా ఈజిప్టుకు జనసామాన్య వస్తువులు పంపగలదని గాని, ఈజిప్టు ఇండియాకు ఆహార ధాన్యాలు పంపగలదని గాని ఈ ఒప్పందంలో లేదు. అయితే ఈ వస్తువుల విషయంలో ఈ రెండు దేశాలు వేరే ప్రత్యేక ఒడంబడికను చేసుకొనగలవని తెలుస్తున్నది.

బల్గేరియా ప్రధానికి స్టాలిన్ అభినందన

లండను, మార్చి 18: నేడు బల్గేరియా ప్రధాన నగరమైన సోఫియాలోని రేడియో యిట్లు ప్రకటించెను.

రష్యాతో బల్గేరియా మైత్రి పత్రమును వ్రాసికొని మూడు సంవత్సరము లైనది. నేడు ఆ మైత్రి పత్రమునకు మూడవ వార్షికోత్సవదినము. అందుకు బల్గేరియా ప్రధాన మంత్రియగు వుల్కోచెర్వెంకోవును అభినందించును, మార్షలు స్టాలిను తింతి వార్తను పంపెను.

రష్యా-బల్గేరియా వర్తకాభివృద్ధి

1950 సం॥ లో రష్యాకు బల్గేరియాకు మధ్యనున్న వర్తకములో నాలుగోవంతును యీ సంవత్సరంవృద్ధి చేయుచు ఉభయ దేశాలమధ్య వ్రాసికోబడిన కొత్తవర్తక ఒడంబడికమీద రెండుకోటుల క్రింటల బల్గేరియా ప్రభుత్వము సంతకము చేసెను. అని ఒక బల్గేరియా వార్తా సంఘము ప్రకటించిన వార్త లండనులో తెలియవచ్చెను.

క్రీడారంగం

ప్రెసిడెన్సీ హార్డు కోర్టు టెన్నిస్

సింగిల్సులో విష్ణుమోహన్ గెలుపు

మద్రాసు, మార్చి 19: మద్రాసు క్రికెటు క్లబ్బువారు నడుపుతున్న ప్రెసిడెన్సీ హార్డు కోర్టు టెన్నిస్ టూర్నమెంటులో నిన్న సింగిల్సు పైనలు ఆట జరిగినప్పుడు ఎస్. విష్ణుమోహన్, ఆర్. కృష్ణన్‌ను ఓడించెను. మిక్స్‌డ్ డబుల్సు పైనలులో ఎస్. విష్ణుమోహన్, మిస్. కృష్ణమూర్తి బాలగోపాల్, మిసెస్ లోబో నను ఓడించిరి. స్త్రీలు డబుల్సు సెమీ ఫైనల్సులో మిసెస్ లోబో మిసెస్ లామ్ ఫార్డులు మిసెస్ బెజీల్, విజయనగరం రాజకుమారి జీలను ఓడించిరి. జూనియర్ సింగిల్సు ఫైనలులో ఆర్. కృష్ణన్, అఫ్సార్ ఖలీలిని ఓడించెను. ఆటల అనంతరం పైనలుపోటీలలో గెలుపొందిన వారికి మద్రాసువిశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా॥ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ గారు బహుమతులను పంచిపెట్టిరి.

రంజీట్రాఫీ క్రికెటు ఫైనల్

ఇందూరు, మార్చి 18: రంజీట్రాఫీ క్రికెటు ఫైనలులో నేడు ఆట రెండవ రోజున హోల్కార్లు జట్టు మొదటి ఇన్నింగ్సు పూర్తి అయిన అనంతరం గుజరాత్ జట్టు బాటింగు చేయుట మారంభించి, సాయంకాలం ఆట నిలిపివేసే సమయానికి 8 వికెట్ల నష్టమునకు 189 పరుగులు చేసిరి. వినోమన్‌కడ్ 11, పాలీ ఉమ్రిగర్ 57 పరుగులుచేసి అవుటయిరి. జి. కిషన్‌చంద్ 73, వాల్టర్ డేసౌజా 46 పరుగులతో బాటింగు చేయుచుండిరి.

ఎం. యు. సి. ఫుట్‌బాల్ టూర్నమెంటు

మద్రాసు, మార్చి 19: ఎం. యు. సి. ఫుట్‌బాల్ టూర్నమెంటులో నిన్న సాయంకాలం కలకత్తా రాజస్థాన్ క్లబ్బు జట్టునకు, బి. ఆండ్ సి. మిల్సు జట్టునకు జరిగిన ఆట 'డ్రా' అయినది. ఇరుపక్షములు చెరి ఒకగోలు చేసినవి.

మద్రాసు లేనులు

మద్రాసు, మార్చి 19: నిన్న గిండీలో జరిగిన గుర్రపు పందెములఫలితము లిట్లున్నవి: కీల్పాకు ప్లేటు 6 ఘ. 1. క్రిస్టెన్ పద్మ, 2. స్కయిహిల్. 3. బ్యూటిఫుల్. టోట్ రు 156 గెలుపునకు రు 26, 16, 18 స్థానములకు.

హోనూరు ప్లేటు 7 ఘ. 1. మైథాన్సు, 2. రూనీగర్ల్. 3. ప్రాహిబిటన్. టోట్. రు 50, గెలుపునకు రు 28, 22, 20 స్థానములకు.

సికంద్రాబాద్ ప్లేటు 7 ఘ. 1. విండ్సర్ సెల్. 2. క్రెడీ అంటిబ్సు. 3. ఇంపీరియల్ మెజస్టీ. టోట్. రు 34 గెలుపునకు రు 14, 14, 16 స్థానములకు.

మిసెస్ ఎం. క్లాక్కె మెమోరియల్ కప్. 10 ఘ. 1. డార్కుసన్. 2. బిగ్ అయిడియా. 3. కింగ్‌కోల్. టోట్ రు 84 గెలుపునకు రు. 26, 76, 122 స్థానములకు.

నెల్లూరుప్లేటు 6 ఘ. 1. రసిలి. 2. టైర్ వర్కున్. 3. యాంగీడ్రోడ్లీ. టోట్. రు. 38 గెలుపునకు రు 16, 34, 52 స్థానములకు.

జోపేరిప్లేటు. 6 ఘ. 1. అనెలెసీ. 2. యుకెలెలీ. 3. డ్రాగన్‌ఫ్లవర్. టోట్ రు 34 గెలుపునకు రు 14, 18, 16 స్థానములకు.

డబుల్ టోట్‌లో 107 టిక్కెట్లకు రు. 207 వంతున ట్రిబుల్ టోట్‌లో 15 టిక్కెట్లకు రు 3801 ల వంతున వచ్చెను.

జాకీమెకాడీ దుర్మరణం

నిన్న గిండీలో గుర్రపుపందెములు జరుగుతుండగా, 5 వ పందెములో కాల్పెట్సన్‌క్వీస్ అను గుర్రమును స్వారీచేస్తున్న జాకీ, మెకాడీ, పందెము మధ్యలో పడిపోయి, బలమైన గాయములు తగిలి జనరల్ ఆస్పత్రిలో చేర్చగా రాత్రి మృతిచెందెను. ఇతని వయస్సు 36 సం.లు. ఇతడు ఆస్ట్రేలియా వాసుడు.

రేడియో

మార్చి 21 బుధవారం

విజయవాడ

ఉ 7 తెలుగున వా॥ 7-15 సంగీత కచేరి 7-30 హరి అయ్యరామశాస్త్రి. హరిదాసభూషణం. కృతులు. 8 ఆంగ్లమున వా॥ 8-15 గీతాంజలి బనవరాజగేయాలు. ఎం. దుర్గాప్రసాద్.

మ 1 చిత్రవాణి (రి) గొల్లభామ గృహప్రవేశం గుణసుందరికథ కీలుగుర్రం పంటుమ్మ దహేజ్ ఎలాన్ ఎక్‌టెన్‌కా సుల్తాన్ గృహస్థి. 1-30 ఆంగ్లమున వా॥ 1-40 గానసుధ (రి) ఎస్. వి. పార్థసారథి ఎన్. వి. సుబ్బయ్యభాగవతార్. 1-50 తెలుగు వా॥ 4 వాద్యసంగీతం వయొలిన్ (రి) కోమలవల్లి శ్రీనివాసన్ రాజమాణిక్యంపిళ్లై ద్వారం వెంకటస్వామినాయుడు.

సా 5-30 ధారా త్రిదేవ వీణ. 6 ఆంగ్లమున వా॥ 6-10 హిందీలో వా॥ 6-20 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-30 గ్రామస్థుల కార్యక్రమం ప్రజారోగ్య ప్రబోధము సామూదాయిక క్రీడా వ్యాయామ సంఘములు ప్రసంగం దుర్గ వెంకటరమణమ్మ చెల్ మోహనరంగా జానపదగేయం విశేషాలు ప్రకటనలు దరఖాస్తు వాతావరణము. 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం దర్మజ నిర్వేదము శాంతిపర్వము పురాణకాలక్షేపము. 7-30 (ఎ) వలె. 7-45 జానపకర్తలు ప్రభుత్వము చర్చ పాల్గొనువారు డి. ఎస్. శాస్త్రి. ఎస్. టి. పి. పట్టాభిరామారావు. 8 నమస్తుభ్యంతెళ్లి సంగీత రూపకం రచన సాళ్వ కృష్ణమూర్తిశాస్త్రి. 8-30 మన్నార్‌గుడి నాగరాజయ్యర్. 9-30 పి. ఆర్. లక్ష్మీపతియాదు కారినెట్. 10 లాక్షియసంగీతం (రి) పి. ఎల్. సరస్వతి ఆర్. తంగమ్మాళ్ ఎస్. పి. వసంతకోకిల. 10-30 ముగింపు.

హైదరాబాద్

ఉ 7 తెలుగున వా॥ 7-15 హిందీలో నేటి కార్యక్రమ నమిత. 7-20 ఆరాధన (రి). 7-30 శ్రీ. వరలక్ష్మి. 8 ఆంగ్లమున వా॥ 8-15 శాస్త్రీయసంగీతం హీరాబాయ్ బరోడ్‌కర్. 8-45 ఫుజలిన్ మజ్‌దుమ్ వలిమ్.

మ 12-30 గీత్ ఫుజలిన్ (రి). 1 పాప్ సంగీత్ (రి). 1-10 స్వరమంజరి (రి). 1-30 ఆంగ్ల వా॥ 1-40 నాదవరంగిణి (రి) 1-50 తెలుగునవార్తలు.

సా 5-30 హిందీలో పిలలకార్యక్రమం. 6 ఆంగ్లమున వా॥ 6-20 శాస్త్రీయసంగీతం హీరాబాయ్ బరోడ్‌కర్. 6-30 ఫుజలిన్ అఫిసర్ సిద్దికి. 6-45 గ్రామసీమ భజనగోష్ఠి వానదేముడా వర్షాపాడు. 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ ఆరోగ్యవిదులు దేవానందరావు ప్రసంగం విశేషాలు మార్కెట్‌ధరలు వాతావరణము 8-15 శతనాడు హైదరాబాద్ ఆంగ్లప్రసంగం. 8-30 ఆంగ్లమున కార్యక్రమం. 8-40 ఇమాల్‌వద్ హీరాబాయ్ బరోడ్‌కర్. 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వార్తలు. 9-30 శ్రోతలు కోరిన పాటలు (రి). 10-15 ముగింపు

క్రిక్కిరిసిన 8-వ వారము

సంసారం

జనతా టాకీస్‌లో (పల్లవరం)

ప్రతిదినం 2 ఆటలు సా. 6 గం. రా. 10 గం. శుక్ర, శని, ఆదివారములు మ. 2 గం. లకు మాటినీ.

టెండరు నోటీసు

గాజుగుడ్డ
GAUZE CLOTH

బూడిదవర్ణములో గాజుగుడ్డ, షుమారు 36" వెడల్పుగలది, 20½ గజాల తానులలో, 50,000 గజాలవరకు కొనుటకు 31-8-51 వరకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. బళ్లారిజిల్లా, యిమ్మిగనూరులో మా గడ్డంగివద్ద డెలివరీ యివ్వబడును.

మూడు రకాలు కొలతలు:
పడుగు 24 నెంబరు అంగుళమునకు ఎండ్సు 24
పేక 26 నెంబరు అంగుళమునకు పిక్సు 18

దిల్లీయు. జ్ఞానంబలరం,
బిజినెస్ మేనేజరు.

మద్రాస్ సోప్‌అండ్ పీపర్సు ప్రొవిడెంట్ కోఆపరేటివ్ సొసైటి లిమిటెడ్,
మద్రాసు.

రోజంతా ఉండే పరిశుభ్రతకు, పరిమళానికి
కేరళ సాండల్‌వుడ్ సబ్బు
SANDAL WOOD
కేరళాసోప్ ఇన్‌స్టిట్యూట్, కాలికట్
పారిశ్రామిక, వాణిజ్యశాఖ, మద్రాసు ప్రభుత్వము

REGISTERED TRADE MARK
తాజ్ మహాల్ వాషర్‌మేన్‌పేట్ మార్కు బీడి
M/s. Syed Khader, Tajmahal Beedi Merchants,
(Founder: Syed Khader, Pensioned Havildar Pension Line, Washermanpet, Madras.
తాజ్ మహాల్ బీడీలు

ప్రకటన

బీడీలమీద కేంద్రప్రభుత్వపు ఎక్సైజు పన్ను హెచ్చింపబడినా, మా కాంట్రాక్టరుల అవరాభివృద్ధిసూచనలను గమనించి మేము మా బీడీలు చిల్లరధరకు. సౌకర్యమైనంతవరకు పూర్వమువలెనే నిలువ నిశ్చయించినాము. మా బీడీలు ఇప్పుడు ప్రశస్తముగ శుభ్రంచేయబడినవని మీకు మరొకసారి భరవసాగా తెల్పుచున్నాము. అనుకరణలనుచూచి మోసపోకండి.

చిల్లర రేట్లు

25 తాజ్‌మహాల్ జాడీబీడీల కిట్టు	...	0-3-0
విడిగా 2 తాజ్‌మహాల్ బీడీలు	...	0-0-3

మెస్సర్సు సయ్యద్ ఖాదర్,
తాజ్‌మహాల్ బీడీలు, మద్రాసు 21.

మీ విలువగల వస్తువులకు గోద్రెజ్ ఇనుప పెట్టె

దొంగతనము, నిప్పు, కీటకములు మీ కష్టార్జితమైన విలువగల వస్తువులను హరించవచ్చును. ప్రత్యేక కవచరక్షణతో, మూడు పెట్లుగల గోద్రెజ్‌వారి ప్రసిద్ధమైన తాళమమర్చిన యీ చిన్న ఇనుప పెట్టెలో వాటిని దాచుకొనుడు. అల్మారాలలోనూ, క్యాష్ బిల్లులకునూ కదలకుండా బిగించుటకు వీలయిన, నమ్మకమగు ఈ ఇనుపపెట్టెలు మీకు యీ ధరకు లభించును.

(సైజు 14" x 12" x 10") రూ. 78 మాత్రమే

వెంటనే నప్పై చేయబడును.

గోడకు అమర్చుటకు రెండు పెట్లుగల ('గార్డియన్') తాళము—వెల్వెట్ లైనింగులకు: చార్జీలు అదనము.

Godrej గోద్రెజ్

దక్షిణ ఇండియా రింగులో మార్గదర్శకులు.

గోద్రెజ్ అండ్ బాయిస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, లిమిటెడ్.
మద్రాసు: 164 బ్రాడ్వే. బెజవాడ: ప